వివిధ రాష్ట్రాల్లో మంత్రుల పర్యటన




PCW తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

మెట్రో, ఏఎంటీఎస్ రెండవ దశల ప్రాజెక్టులకు అనుమతులివ్వండి




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 343 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శనివారం 06 డిసెంబర్ 2025


# భారత్,రష్యాల శాంతిమార్గం

- భారత్ ఎల్లప్పుడూ శాంతిపక్షమే
- దైత్యంతోనే రష్యా, ఉక్రెయిన్‌లు విభేదాల పరిష్కారం
- పుతిన్‌తో భేటీలో ప్రధాని మోడీ స్పష్టీకరణ



**న్యూఢిల్లీ,డిసెంబర్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్) :** శాంతిపక్షానే భారత్ నిలుస్తుందని, ఉక్రెయిన్ సంక్షోభాన్ని శాంతియుతంగా, చర్చల ద్వారా పరిష్కరించుకునేందుకు సహకరిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. న్యూఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో రష్యా అధ్యక్షుడు పుతిన్ తో శుక్రవారం జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ప్రధాని పాల్గొన్నారు. మిగతా2లో...

# భారత్‌తో బంధం మరింత బలోపేతం

- భారత్-రష్యా మధ్య 64 బిలియన్ డాలర్ల వ్యాపారం
- ఇరుదేశాల మధ్య మరింత వాణిజ్య సహకారం
- అమెరికా ఆంక్షలు ఉన్నా చమురు రవాణా ఆగదు
- అణువిద్యుత్ తదితర రంగాల్లో సహకారం కొనసాగిస్తాం
- ఉగ్రవాదంపై పోరులో భారత్‌తో కలసి నడుస్తాం
- ఉక్రెయిన్‌తో యుద్ధంపై మోడీ సూచనలు స్వాగతిస్తున్నాం
- మోడీతో భేటీలో సంయుక్త మీడియా సమావేశంలో పుతిన్




## రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించిన ఆర్బీఐ




**న్యూఢిల్లీ:డిసెంబర్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్) :** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇవాళ కీలక ప్రకటన చేసింది. రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించింది. 5.5 శాతం నుంచి 5.25 శాతానికి రెపో రేటు తగ్గించారు. మూడు రోజుల పాటు సాగిన మానిటరీ పాలసీ కమిటీ మీటింగ్‌లో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా పేర్కొన్నారు. రెపో రేటు తగ్గింపు అంశాన్ని ఆయన ఇవాళ ప్రకటించారు. రెపో రేటు తగ్గించడం వల్ల .. మరింత చౌకగా రుణాలు పొందే అవకాశం ఉంటుంది. జూన్‌లో జరిగిన ఎంపీసీ మీటింగ్‌లో రెపో రేటును 6 శాతం నుంచి 5.5 శాతానికి తగ్గించారు.

# రాష్ట్రం కోసం ఎన్ని సార్లయినా ఢిల్లీ వెళతా...

● ప్రధానిని, కేంద్రమంత్రులను కలుస్తూనే ఉంటా... ● నిధులు, అనుమతుల కోసం సిఎంగా నా బాధ్యత
● నాకు ఓపిక ఉంది..కొట్లాడే దమ్ముంది ● నర్సంపేట సభలో సిఎం సంచలన వ్యాఖ్యలు



**వరంగల్,డిసెంబర్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఢిల్లీ పర్యటనలు, ప్రధాని మోడీ, కేంద్ర మంత్రులను కలవడంపై ప్రతిపక్ష బీఆర్ఎస్ చేస్తోన్న విమర్శలను సీఎం రేవంత్ రెడ్డి గట్టిగా తిప్పికొట్టారు. సిఎంగా ఢిల్లీ వెళ్లి ప్రధానిని, మంత్రులను కలవడం ధర్మమని అన్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం ఎవరినైనా కలుస్తా. ఎవరితోనైనా కొట్లాడుతా.. ఢిల్లీనైనా ఢీ కొడుతా. నిధులు తీసుకొస్తా. అడగాడనికి వెనుకాడను. రాకపోతే కొట్లాడటానికి అసలే భయపడను. కావలసిన నిధులు, రావలసిన అనుమతుల కోసం ప్రధానమంత్రి, కేంద్ర మంత్రుల వద్దకు వెళ్లి అడగడం ముఖ్యమంత్రిగా నా బాధ్యత అన్నారు. ఒకటికి వంద సార్లు తిరుగుతా. నాకు ఓపిక ఉంది. వయసుంది. విషయాన్ని వివరించే కనీస పరిజ్ఞానం నాకుందని సిఎం రేవంత్ అన్నారు. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం వరంగల్ జిల్లా నర్సంపేట బహిరంగ సభలో మిగతా2లో...

# ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మా లక్ష్యం

- అర్బన్ ఏరియాల్లో కూడా బహుళ అంతస్థుల నివాసాలు
- హిల్ట్ పాలసీపై కెటిఆర్‌వి అర్థం లేని విమర్శలు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడి



**హైదరాబాద్,డిసెంబర్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తమ ప్రభుత్వం వచ్చాక పేదలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. అర్హులైన పేదలందరికీ ఇళ్లు ఇవ్వాలన్నది తమ ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల అంశంపై నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు కేటాయించే బాధ్యత తీసుకున్నట్లు పేర్కొన్నారు. వచ్చే మూడేళ్లలో అర్బన్ ప్రాంతాల్లోనూ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం. ఇక్కడ జీ ప్లస్ త్రీ, జీ ప్లస్ ఫోర్ విధానంలో నిర్మిస్తాం. మధ్యతరగతి వర్గాలకూ మంజూరయ్యేలా చర్యలు చేపట్టాం. ప్రస్తుతం 3.82 లక్షల ఇళ్ల నిర్మాణం జరుగుతోందని పొంగులేటి తెలిపారు. రాష్ట్రంలో మూడు లక్షల ఇందిరమ్మ ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని మంత్రి పొంగులేటి వ్యాఖ్యానించారు. త్వరలో లక్ష ఇళ్లు గృహప్రవేశానికి సిద్ధం అవుతాయని మిగతా2లో...

## హిల్ట్ పాలసీపై తెలంగాణ హైకోర్టులో విచారణ

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ



**హైదరాబాద్,డిసెంబర్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్) :** హిల్ట్ పాలసీపై తెలంగాణ హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. హిల్ట్ పాలసీపై ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ పిటిషన్లు దాఖలు చేశారు. 9,292 ఎకరాల మిగతా2లో...



## కొలిక్కి వస్తున్న ఇండిగో వ్యవహారం

పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు

**న్యూఢిల్లీ,డిసెంబర్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఇండిగో విమానాల సర్వీసుల రద్దు వ్యవహారం కొలిక్కి వస్తోందని పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. గత రెండు రోజులుగా రద్దయిన సర్వీసులు క్లియర్ మిగతా2లో...

## చంద్రబాబును కలిసిన మంత్రి కోమటిరెడ్డి

- గ్లోబల్ సమ్మిట్‌కు ఆహ్వాన పత్రిక అందచేత






## కెసిఆర్‌తో ఏకగ్రీవ సర్పంచ్‌ల భేటీ

మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమే అని వ్యాఖ్య

**గజ్వేల్,డిసెంబర్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్) :**తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల జోష్ ఊపందుకుంది. తొలి విడత పోలింగ్ ఈ నెల 11న జరుగనున్నది. అయితే పలు గ్రామాల్లోని ప్రజలు తమ గ్రామం అభివృద్ధే లక్ష్యంగా సర్పంచ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకుంటున్నారు. ఈ క్రమంలో ఎర్రవల్లి, నర్సన్నపేట గ్రామ పంచాయతీలకు సర్పంచ్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ మిగతా2లో...

# సాయి ఈశ్వర్ మరణానాకి ప్రభుత్వానిదే బాధ్యత

- బిసి రిజర్వేషన్లతో మోసం వల్లే అతను ఆత్మహత్య
- అతని కుటుంబానికి 50లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి
- బిఆర్ఎస్ నేతలు కెటిఆర్, హరీష్ రావులు డిమాండ్



**హైదరాబాద్,డిసెంబర్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్) :** సాయిఈశ్వర్ మరణానాకి ప్రభుత్వానిదే బాధ్యతని బిఆర్ఎస్ ఆరోపించింది. బిసి రిజర్వేషన్ల పేరుతో మోసం చేయడం వల్లనే అతను ఆత్మహత్యకు పాల్పడ్డాడని విమర్శించింది. బీసీ రిజర్వేషన్ల పేరిట సీఎం రేవంత్ రెడ్డి చేసిన దారుణమైన మోసానికి సాయి ఈశ్వర్ అనే యువకుడి నిండు ప్రాణం బలైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్న హామీకి కాంగ్రెస్ సర్కారు తూట్లు పొడవడాన్ని మిగతా2లో...

# భారత్,రష్యాల శాంతిమార్గం

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం ప్రధాని మాట్లాడుతూ, దేశాల సంక్షేమం శాంతి మార్గంలోనే ఉందని, దౌత్యం ద్వారానే రష్యా, ఉక్రెయిన్‌లు విభేదాలను పరిష్కరించుకుంటారనే నమ్మకం తనకు ఉందని చెప్పారు. భారత్, రష్యా కలిసి ప్రపంచాన్ని శాంతి మార్గంలో నడిపిద్దామని పుతిన్‌తో అన్నారు. ఉక్రెయిన్ సంక్షోభం మొదలైనప్పటి నుంచి పుతిన్ ప్రభుత్వం భారత్‌పై విశ్వాసం ఉంచి ప్రతి విషయాన్ని తమతో పంచుకుందని మోదీ అన్నారు. ఇరుదేశాల మధ్య నమ్మకం అనేది గొప్ప బలమని, ఇదే విషయాన్ని తాము పదేపదే చెబుతూ వచ్చామని, ప్రపంచానికి కూడా తెలియజేశామని అన్నారు. ఇటీవల కాలంలో గ్లోబల్ నేతలతో తాను ఎప్పుడు మాట్లాడినా ఇండియా తటస్థం కాదనీ, ఇండియాకు స్పష్టమైన వైఖరి ఉందని, శాంతియుతంగా జరిగే ఏ పరిష్కారానికైనా తమ మద్దతు ఉంటుందని చాలా స్పష్టంగా చెప్పామని మోదీ తెలిపారు. భారత్-రష్యా మధ్య భాగస్వామ్యానికి ఇంధన భద్రత అనేది బలమైన స్తంభం వంటిందని, పరస్పర లాభదాయక సహకారాన్ని తాము కొనసాగిస్తామని మోదీ చెప్పారు. సివిల్ న్యూక్లియర్ ఎనర్జీలో తమ భాగస్వామ్యం దశాబ్దాల నాటిదని, క్రిటికల్ మినిరల్స్ అంశంలోనూ పరస్పర సహకారం తప్పనిసరని అన్నారు. ఆర్థిక సహకారం పెంపునకు విజన్ 2023 డాక్యుమెంట్‌పై ఉభయదేశాలు సంతకం చేసినట్టు చెప్పారు. ఇండియా-రష్యా బిజినెస్ ఫోరంలోనూ ఈరోజు తామిరువురూ పాల్గొంటామని, ఇరుదేశాల మధ్య వాణిజ్య సంబంధాలను పటిష్టం చేసేందుకు ఇది వేదిక అవుతుందని తాము బలంగా నమ్ముతున్నామని చెప్పారు. కాగా, ఉక్రెయిన్‌తో శాంతియుత పరిష్కారానికి తాము పని చేస్తున్నట్టు పుతిన్ కూడా ప్రధాని మోదీకి తెలిపారు. కాగా, దీనికి ముందు పుతిన్‌కు రాష్ట్రపతి భవన్‌లో ఘన స్వాగతం పలికారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ, ఇతర ప్రముఖులు హాజరయ్యారు. తన పర్యటనలో భాగంగా రాజ్‌ఘాట్‌లోని మహాత్మాగాంధీ విగ్రహానికి పుతిన్ నివాళులర్పించారు. మోడ్రన్ ఇండియా వ్యవస్థాపకుల్లో ఒకరిగా, గొప్ప ఫిలాసఫర్‌గా, మానవతావాదిగా మహాత్మాగాంధీ నిలిచారని, ప్రపంచ శాంతికి ఎనలేని కృషి చేశారని పుతిన్ అక్కడి విజిటర్స్ బుక్‌లో రాశారు. స్వేచ్ఛ, మంచితనం, మానవత్వంపై మహాత్మాగాంధీ ఆలోచన నేటికీ నిత్య నూతనమని గుర్తుచేసుకున్నారు.

# భారత్‌తో బంధం మరింత బలోపేతం

**న్యూఢిల్లీ,డిసెంబర్ 5(పిసిడబ్ల్యూ న్యూస్) :** టెర్రరిజానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో భారత్‌తో కలిసి నడుస్తామని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అన్నారు. టెర్రరిజాన్ని పూర్తిగా నాశనం చేసేందుకు భారత్‌కు అండగా ఉంటామని స్పష్టం చేశారు. శుక్రవారం ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో ద్వైపాక్షిక శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోదీ, పుతిన్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుతిన్ మాట్లాడుతూ.. 'మోదీతో నిర్మాణాత్మక చర్చలు జరిగాయి. భారత్ ఆతిథ్యం ఎంతో సంతోషాన్నిచ్చింది. అనేక అంశాల్లో ఇరుదేశాల మధ్య అవగాహన కుదిరింది. విభిన్న అంశాలపై పరస్పరం అభిప్రాయాలు పంచుకున్నాం. భారత్-రష్యా మధ్య 64 బిలియన్ డాలర్ల వ్యాపారం జరిగింది. ఇరుదేశాల మధ్య ట్రేడ్ మరింత పెంచేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆయిల్ సహా అన్ని రంగాల్లో సహకారం అందిస్తాం. ఉమ్మడి ప్రాజెక్టులు, సాంకేతిక అంశాల్లో పరస్పర సహకారం ఉంటుంది. సొంత కరెన్సీల్లో ఇరుదేశాల మధ్య వాణిజ్యం జరుగుతోంది. కొడంకుళం అణువిద్యుత్ ప్రాజెక్టుకు సహకరిస్తాం. విద్యుత్ రంగంలో ఖర్చు తగ్గింపునకు సాయం అందిస్తాం. భారత్‌తో కీలక ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. భారత్‌కు నిరంతరంగా ఇంధనాన్ని సరఫరా చేయడానికి సిద్ధంగా ఉన్నాం' అని అన్నారు. భారతదేశం బ్రిక్స్ అధ్యక్ష పదవిని చేపడుతుందని అధ్యక్షుడు పుతిన్ తెలిపారు. వచ్చే ఏడాది భారతదేశం బ్రిక్స్ అధ్యక్ష పదవిని చేపడుతుందన్నారు. భారత్‌కు అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందిస్తామన్నారు. ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధాన్ని ఆపటానికి ప్రధాని మోదీ ఎంతో ప్రయత్నిస్తున్నారని చెప్పారు. యుద్ధం ఆపే ప్లాన్ గురించి తనకు వివరించి చెప్పారని అన్నారు. అమెరికా లాంటి దేశాల నుంచి వాణిజ్య ఒత్తిడులు ఎదురైతున్నప్పటికీ .. భారత్- రష్యా మధ్య ఇంధన సరఫరా కొనసాగుతుందని స్పష్టం చేశారు. అంతే కాకుండా భారత్-రష్యా క్రమంగా చెల్లింపుల కోసం తమ జాతీయ కరెన్సీలను ఉపయోగించే దిశగా కదులుతున్నాయని.. దాదాపు 96 శాతం వాణిజ్య చెల్లింపులు జాతీయ కరెన్సీలలోనే జరుగుతున్నాయన్నారు. మీడియా సమావేశంలో మోదీ మాట్లాడుతూ.. ఉగ్రవాదంపై పోరుకు భారత్- రష్యా కలిసి నడుస్తాయన్నారు. ఇటీవల పహల్గాంలో జరిగిన దాడికి, గతేడాది రష్యా రాజధాని మాస్కో లోని క్రాకస్ సిటీ కాన్సర్ట్ హాల్‌లో జరిగిన దాడికి మూల కారణం ఉగ్రవాదమేనని అన్నారు. మానవత్వ విలువలపై చేస్తున్న ఈ ప్రత్యక్ష దాడులకు వ్యతిరేకంగా ఉగ్రవాదంపై పోరుకు ఇరుదేశాలు ఏకమైనట్లు తెలిపారు. భారత్, రష్యా, యూఎన్, జీ20, బ్రిక్స్ వేదికలు సన్నిహిత సహకారాన్ని కలిగి ఉన్నాయని.. ఈ వేదికలన్నింటిలో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సహకారాన్ని కొనసాగిస్తామన్నారు.

# రాష్ట్రం కోసం ఎన్ని సార్లయినా ఢిల్లీ వెళతా...

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి మాట్లాడారు. కాకతీయ కాలం నుంచి ప్రపంచానికి పోరాట పంథాను చాటిచెప్పిన వరంగల్ గడ్డ, సమ్మక్క-సారలమ్మ, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, దాశరథి కృష్ణమాచార్యులు, కాళోజీ నారాయణ రావు, పీవీ నర్సింహరావు నుంచి తెలంగాణ మలిదశ ఉద్యమానికి నాయకత్వం వహించిన ప్రొ జయశంకర్ ప్రజా ప్రభుత్వానికి స్ఫూర్తిగా నిలుస్తారు. వారి స్ఫూర్తిగానే ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. నిరుపేదలు, దళిత, గిరిజన, ఆదివాసీ, మైనారిటీ పిల్లలు చదువుకుంటేనే భవిష్యత్తు ఉంటుంది. అవసరమైన సౌకర్యాలు కల్పించి నాణ్యమైన చదువులు అందించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. తాతముత్తాల కాలం పది తరాలుగా వృత్తులు చేసుకుంటూ వచ్చినా బతుకులు మారలేదు. చదువొక్కటే మన బతుకుల్లో మార్పు తీసుకొస్తుంది. నిలబెడుతుంది. ప్రపంచంతో పోటీ పడేలా చేస్తుంది. ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అనేక సామాజిక అంశాలను పరిగణలోకి తీసుకుని.. ఒకవైపు రైతులు, మరోవైపు మహిళలు, ఇంకోవైపు యువత కోసం కార్యక్రమాలు చేపట్టింది. యువత కోసం ఉద్యోగ నియాకాలు చేపట్టాం. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాది లోపే 61 వేల ఉద్యోగాలిచ్చాం. ఇంకా 40 వేల ఉద్యోగాలిచ్చే పక్రియ మొదలవుతుంది. అభివృద్ధిపథంలో సాగాలంటే ఎడ్యుకేషన్,ఇరిగేషన్,కమ్యునికేషన్ అత్యంత కీలకమని, ఆయా రంగాల్లో లక్ష్యాలను సాధించడానికి ఈ నెల 8, 9, తేదీల్లో ప్రపంచ స్థాయిలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహిస్తున్నాం అని వివరించారు. హైదరాబాద్‌తో సమంగా వరంగల్‌ను అభివృద్ధి చేయాలి. పక్క రాష్ట్రాల్లో నాలుగైదు విమానాశ్రయాలుంటే, తెలంగాణలో ఒక్కటి మాత్రమే ఉంది. పదేండ్లలో వీటి గురించి పట్టించుకోలేదు. కనీసం రోడ్లు వేయలేదు. డిసెంబర్ ఆఖరునాటికి భూసేకరణ పూర్తి చేసి మార్చి 31 లోపు వరంగల్ విమానాశ్రయ పనులు ప్రారంభిస్తాం అన్నారు. వందల సంవత్సరాల చరిత్ర కలిగిన సమ్మక్క, సారలమ్మ మందిరం అద్భుతంగా నిర్మాణమవుతోందని, అదే తరహాలో వరంగల్‌ను అభివృద్ధి చేస్తాం. తాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తాం అన్నారు. రాష్ట్రంలో ప్రతి మారుమూల తండాకు రోడ్డు కనెక్టివిటీ ఉండాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని, రాష్ట్రంలో ఏ గ్రామానికీ రోడ్డు లేదన్న మాట వినదలచుకోలేదని అన్నారు. రోడ్లు, భవనాల శాఖ, పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో 20 వేల కోట్లు వెచ్చించి రోడ్లు నిర్మిస్తున్నాం. ప్రతి గూడెం నుంచి మండల కేంద్రానికి, ప్రతి మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి రెండు వరుసలు, జిల్లా కేంద్రం నుంచి రాజధానికి నాలుగు వరుసల రోడ్లు వేస్తున్నాం. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో మహిళాభ్యున్నతి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టాం. ఉచిత బస్సు సౌకర్యం, సంఘాలకు వడ్డీ లేని రుణాలు, సోలార్ విద్యుత్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు, ఉత్పత్తుల విక్రయానికి శిల్పారామంలో ఇందిరా మహిళా శక్తి బజార్, బస్సులకు యజమానులుగా.. ఇలా అనేక పథకాలు అమలు చేస్తున్నాం అన్నారు. ఇంటి ఆడబిడ్డకు చీరె పెట్టడం ఒక సంప్రదాయం. ఇంట్లో సొంత సోదరుడి తరహాలో ప్రతి ఏటా సారె పండుగ చేసుకోవాలని గ్రామీణ ప్రాంతాల్లో 65 లక్షల మంది ఆడబిడ్డలకు చీర అందిస్తున్నాం. రాష్ట్రంలో 18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఆడబిడ్డకు చీరె చేరాలి. రాష్ట్రంలో ఏ ఒక్క ఆడబిడ్డ కూడా నాకు చీర రాలేదని అనొద్దు. గ్రామీణ ప్రాంతాల్లో పూర్తయ్యాక, మార్చిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పట్టణ, మున్సిపాలిటీల్లో చీరె అందజేస్తాం. ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందాలన్న లక్ష్యంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేస్తోందన్నారు.

# ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మా లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొన్నారు. వచ్చే ఏడాది మార్చి నాటికి మూడు లక్షల ఇళ్లకు గృహప్రవేశం పూర్తి అవుతుందని వివరించారు. వచ్చే ఏప్రిల్ నాటికి రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభం అవుతుందని చెప్పుకొచ్చారు. కోర్ అర్బన్ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల కోసం కూడా ప్రణాళిక సిద్ధమైందని వెల్లడించారు. గ్రౌండ్ ప్లస్ ఫోర్ బిల్డింగ్ నిర్మించి పేదలకు ఇచ్చే ప్రణాళికలు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. త్వరలో అర్బన్ ప్రణాళిక ప్రకటిస్తామని స్పష్టం చేశారు. ఓ ఆర్ ఆర్‌కు ఆనుకుని నలువైపులా ఉన్న స్థలాల్లో ఇళ్లు నిర్మిస్తామని తెలిపారు. ఒక్కో చోట 10వేల ఇళ్లు నిర్మించి నో ప్రాఫిట్, నో లాస్ కింద మధ్యతరగతి ప్రజలకు ఇస్తామని వివరించారు. గ్లోబల్ సమ్మిట్‌లో ప్రణాళికలు ప్రకటిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. గగత కేసీఆర్ ప్రభుత్వం హౌసింగ్ శాఖను నిర్వీర్యం చేసిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హౌసింగ్ శాఖను తిరిగి తాము బలోపేతం చేశామని వివరించారు. గతంలో నిర్మించి మధ్యలో వదిలేసిన ఇళ్లకు కూడా ఇందిరమ్మ పథకం వర్తింపజేయాలని తాము ఆలోచిస్తున్నామని చెప్పుకొచ్చారు. రూరల్‌లో, అర్బన్‌లో ఇళ్ల స్థలం లేని నిరుపేదలకు కూడా త్వరలో శుభవార్త చెబుతామని పేర్కొన్నారు. ఒక విడతలోనే ఇళ్లు ఇచ్చి తాము చేతులు దులుపుకోమని చెప్పుకొచ్చారు. హిల్ట్‌పాలసీ పై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వాఖ్యలపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందించారు. హిల్ట్ పాలసీపై కేటీఆర్ అడ్డగోలుగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. కేసీఆర్ అధికారంలోకి వస్తే హిల్ట్ పాలసీ రద్దు చేస్తామని అంటున్నారని... నోటికొచ్చినట్లుగా కేటీఆర్ మాట్లాడటం సరికాదని హితవు పలికారు. బీఆర్ఎస్ ప్రాంతీయ పార్టీ అని.. వారి హయాంలో ఇష్టం వచ్చినట్లుగా చేశారని ఫైర్ అయ్యారు. తమ ప్రభుత్వం చాలా వినూత్న నిర్ణయాలు తీసుకుంటుందని.. కేసీఆర్ హయాంలో లాగా తాము చేయమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.

# వివిధ రాష్ట్రాల్లో మంత్రుల పర్యటన

### గ్లోబల్ సమ్మిట్ ఆహ్వాన పత్రికలు అందచేత

**హైదరాబాద్,డిసెంబర్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఈనెల 8,9 తేదీల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్-2047 గ్లోబల్ సమ్మిట్ కు హాజరవ్వాలని వివిధ రాష్ట్రాల్లో పర్యటించిన మంత్రులు ఆయా సిఎంలకు ఆహ్వానాలు అందించారు. డిప్యూటి సిఎం జా÷÷-ఖండ్ సిఎంను ఆహ్వానించారు. అలాగే జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాను, తమిళనాడు సిఎం స్టాలిన్‌ను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేకంగా ఆహ్వానించారు. న్యూఢిల్లీలోని జమ్ముకశ్మీర్ హౌస్‌లో సీఎం ఒమర్ అబ్దుల్లాను శుక్రవారం మంత్రి ఉత్తమ్ కలిశారు. ఈ భేటీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ముద్రించిన ఆహ్వాన పత్రికను జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాకు ఉత్తమ్ కుమార్ రెడ్డి అందజేశారు. అలాగే స్టాలన్‌కు కూడా పత్రికను అందించారు. 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వృద్ధి లక్ష్యంగా తెలంగాణ భవిష్యత్తు సంకల్పంతో ముందుకు సాగుతుందని వివరించారు. దీనికి అనుగుణంగా అన్ని రంగాల వృద్ధి లక్ష్యాలు, అనుసరించే భవిష్యత్తు ప్రణాళికలను విశ్లేషించేలా తెలంగాణ రైజింగ్?-2047 విజన్? డాక్యుమెంట్?ను రూపొందించినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. నీతి అయోగ్? సలహాలు సూచనలతో పాటు.. అన్ని రంగాల నిపుణుల మేథో మథనంతో తయారు చేసిన ఈ విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించనున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఒమర్ అబ్దుల్లాకు వివరించారు. ఈ సందర్భంగా సీఎం ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ.. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కి ఆహ్వానించినందుకు తెలంగాణ ముఖ్యమంత్రి, స్వయంగా ఆహ్వానపత్రాన్ని అందచేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ప్రత్యక్షంగా హాజరు కాలేకపోతున్నానని కానీ గ్లోబల్ సమ్మిట్ విజయవంతం కావాలని ఆశిస్తున్నానని అన్నారు. అదేవిధంగా హైదరాబాద్ ప్రపంచ స్థాయి నగరంగా అభివృద్ధి చెందుతుందని విశ్వసిస్తున్నానని చెప్పారు.

# హిల్ట్ పాలసీపై తెలంగాణ హైకోర్టులో విచారణ

(మొదటి పేజీ తరువాయి)

భూ కేటాయింపుల విషయంలో రూపొందించిన జీఓ నిబంధనలకు విరుద్ధంగా ఉందని హైకోర్టుకు ఆయన తెలిపారు. దీనిపై సీబీఐ లేదా ఈడీ దర్యాప్తు చేయించాలని పిటిషనర్ విజ్ఞప్తి చేశారు. ఇప్పటివరకు ఉన్న రికార్డులను సీజ్ చేసి ఫోరెన్సిక్ ఆడిట్ చేయించాలని కోర్టుకు విన్నవించారు. పిటిషనర్ వాదనలు విన్న ధర్మాసనం.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. వెంటనే రిప్లైల్ దాఖలు చేయాలని న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను డిసెంబర్ 29వ తేదీకి వాయిదా వేసింది హైకోర్టు.

# కొలిక్కి వస్తున్న ఇండిగో వ్యవహారం

(మొదటి పేజీ తరువాయి)

అయ్యాయని వెల్లడించారు. నేటి నుంచి ఎయిర్‌పోర్టుల్లో సాధారణ కార్యకలాపాలు ప్రారంభమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రద్దీ లేదా వేచి ఉండే పరిస్థితి ఉండదని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. వెంటనే మొదలుపెట్టగలిగే అన్ని కార్యకలాపాలను ప్రారంభించాలని ఇండిగోను ఆదేశించామని తెలిపారు. పరిస్థితిని సాధారణ స్థితికి తీసుకురావడం తమ తక్షణ కర్తవ్యమని మంత్రి తెలిపారు. ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ÷÷-లట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్ నిబంధనలు, షెడ్యూలింగ్ నెట్‌వర్క్‌ను తాము నిశితంగా పరిశీలిస్తున్నామన్నారు. అన్ని విమానయాన సంస్థలు నిబంధనలు సరిగా పాటిస్తున్నాయో, లేదో నిర్ధారిస్తామని తెలిపారు. ఈ మొత్తం వ్యవహారంలో ఎక్కడ, ఎలా తప్పు జరిగిందో తెలుసుకోవడానికి ఒక విచారణ కమిటీని ఏర్పాటు చేశామని రామ్మోహన్ నాయుడు తెలిపారు. బాధ్యులైన వారిపై తప్పకుండా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పిల్లలు, వృద్ధులు, పాలిచ్చే తల్లులు, వికలాంగులకు విమానయానంలో ప్రాధాన్యం ఇవ్వాలని అన్ని ఎయిర్‌పోర్ట్, ఎయిర్‌లైన్ ఆపరేటర్లను ఆదేశించినట్లు పేర్కొన్నారు.

# చంద్రబాబును కలిసిన మంత్రి కోమటిరెడ్డి

**అమరావతి,డిసెంబర్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** చంద్రబాబు విజన్‌కి తగ్గట్టు అమరావతి ఫ్యూచరిస్టిక్ క్యాపిటల్‌గా అభివృద్ధి చెందుతోందని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో జరిగే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును ఆహ్వానించేందుకు ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయానికి వచ్చిన కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడారు. పవన్ కల్యాణ్‌పై అప్పటి పరిస్థితుల మేరకు వ్యాఖ్యలు చేశా.. ఇప్పుడు చంద్రబాబును ఆహ్వానించడానికి వచ్చా. రెండు రాష్ట్రాలు కలిసి ఉండాలి.. అదే స్నేహం కొనసాగాలి. చంద్రబాబు విజన్ 2020 అభివృద్ధికి ప్రతిరూపం హైదరాబాద్ అని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శుక్రవారం కలిశారు. ఉండవల్లిలో చంద్రబాబు నివాసంలో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు సీఎం చంద్రబాబును ఆహ్వానించారు. అనంతరం ఇరు రాష్ట్రాలకు సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో మీడియాతో మాట్లాడారు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు సీఎం చంద్రబాబును ఆహ్వానించేందుకు తాను అమరావతికి వచ్చానని తెలిపారు. హైదరాబాద్‌లో హైటెక్ సిటీ ఏర్పాటయ్యాక పక్కనే రహేజా మైండ్ స్పేస్‌లో ఐదు లక్షల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని వివరించారు. బెంగళూరు తర్వాత హైదరాబాద్ ఐటీ రంగంలో రెండో స్థానంలో ఉందని చెప్పుకొచ్చారు. తెలంగాణ ప్రభుత్వం గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తోందని.. ఈ క్రమంలోనే అన్ని రాష్ట్రాల సీఎంలను ఆహ్వానిస్తున్నామని పేర్కొన్నారు.ఇందులో భాగంగా ఏపీ ముఖ్యమంత్రి, సీనియర్ నేత చంద్రబాబు నాయుడును ఆహ్వానించేందుకు వచ్చానని తెలిపారు. సీఎం చంద్రబాబు తప్పకుండా సమ్మిట్‌కు హాజరవుతారనే తాము భావిస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణలో కోకాపేట ఏరియాలో భూముల విలువ రూ.100 కోట్లు పలుకుతున్నాయని వివరించారు. అందుకే ఆదిభట్ల వద్ద ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి తమ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తోందని తెలిపారు. ఇప్పుడు ఇంజనీరింగ్ పూర్తయిన విద్యార్థుల్లో స్కిల్స్ ఉండటం లేదని... వారికి పలు అంశాలపై అవగాహన కల్పించేలా తమ ప్రభుత్వం కార్యక్రమాలు చేపడుతోందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు.

# కెసిఆర్‌తో ఏకగ్రీవ సర్పంచ్‌ల భేటీ

(మొదటి పేజీ తరువాయి)

అధినేత కేసీఆర్ ను ఏకగ్రీవంగా ఎన్నికైన ఎర్రవల్లి, నర్సన్నపేట గ్రామ పంచాయతీల సర్పంచులు కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు.తనను కలిసిన గ్రామస్తులతో కేసీఆర్ మాట్లాడుతూ.. మనకు అన్ని కాలాలు అనుకూలంగా వుండవని అన్నారు. కొన్ని కొన్ని సమయాల్లో కష్టాలు వస్తాయి వాటికి వెరవకూడదన్నారు. మల్లా మన ప్రభుత్వమే వస్తుంది. తెలంగాణ పల్లెలకు తిరిగి మంచిరోజులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అప్పుడిదాకా ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో అధైర్య పడొద్దన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం అందించిన స్ఫూర్తితో స్వయంశక్తితో పల్లెలను అభివృద్ధి చేసుకుంటూ ముందుకు నడవాలని సూచించారు. ఇప్పుడు నూతనంగా ఎన్నికైతున్న సర్పంచులు గొప్ప ఆలోచనలతో తమ గ్రామాలను అభివృద్ధి చేసుకునేందుకు ప్రణాళికలు రచించుకోవాలన్నారు. గంగదేవిపల్లి లాంటి అభివృద్ధి చెందిన స్వయం సహాయక గ్రామాలను ఆదర్శంగా తీసుకొని, ప్రజల భాగస్వామ్యంతో కమిటీలు వేసుకొని, మన పని మనం చేసుకుంటూ, మన ప్లలె అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఎవరో ఏదో చేస్తారని ఏదో ఇస్తారని ఆశలు పెట్టుకొని ఆగం కావద్దని కేసీఆర్ తెలిపారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం అందించిన స్ఫూర్తితో తమ ప్లలెలను సామాజిక ఆర్థిక స్వయం సమృద్ధి కేంద్రాలుగా తీర్చి దిద్దుకోవాలని కేసీఆర్ కోరారు.

# సాయి ఈశ్వర్ మరణానాకి ప్రభుత్వానిదే బాధ్యత

(మొదటి పేజీ తరువాయి)

తట్టుకోలేకే ఈశ్వర్ ఆత్మాహుతి చేసుకున్నాడని తెలిపారు. పంచా యతీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు కేవలం 17 శాతానికే కుదించిన ముఖ్యమంత్రి రాష్ట్రంలోని వెనుకబడిన వర్గాలకు వెన్నుపోటు పొడిచారని కేటీఆర్ మండిపడ్డారు. ఇది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్యేనని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కూడా సాయి ఈశ్వర్ మరణానికి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. కులగణనను మొదలుకుని న్యాయస్థానాల్లో నిలబడని జీవోల దాకా కాంగ్రెస్ ఏమాత్రం చిత్తశుద్ధి లేకుండా కామారెడ్డి డిక్లరేషన్‌కు సమాధి కట్టిందని కేటీఆర్ అన్నారు. బాధితుడి కుటుంబానికి ప్రభుత్వం 50 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల పేరిట సీఎం రేవంత్ రెడ్డి ఆడిన రాక్షస రాజకీయ క్రీడలో తమ్ముడు సాయి ఈశ్వర్ బలైపోవడం తనను తీవ్రంగా కలిచివేసిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. బీసీ బిడ్డ ఆత్మబలిదానానికి కారణమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీసీ సమాజం ఎన్నటికీ క్షమించదని తెలిపారు. ఇది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్య అని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి అధికార దాహానికి బలైన ప్రాణం ఇది అని పేర్కొన్నారు. సాయి ఈశ్వర్ ఆత్మకు శాంతి కూరాలని ఆ దేవుడిని హరీశ్‌రావు ప్రార్థించారు. బాధితుడి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని, రూ. 50 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని బీఆర్ఎస్ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని సాయి ఈశ్వర్ ఇటీవల ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే తీన్మార్ మల్లన్నను కలవడానికి వెళ్లిన సాయిఈశ్వర్ గురువారం సాయంత్రం.. ఆయన ఆఫీసు ముందు పెట్రోల్ పోసుకుని నిప్పటించుకున్నాడు. ఇది గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించాడు. దీంతో హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్న వారు మంటలను ఆర్పివేసి సాయిఈశ్వర్‌ను గాంధీ ఆస్పత్రికి తరలించారు. అక్కడే పరిస్థితి విషమించడంతో శుక్రవారం సాయిఈశ్వర్ ప్రాణాలు కోల్పోయాడు.

# మెట్రో, ఏంఏంటీఏస్ రెండవ దశల ప్రాజెక్టులకు అనుమతులివ్వండి

**బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర**






**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్) :** హైదరాబాద్ మెట్రో, మల్టీ మోడల్ ట్రాన్స్ పోర్ట్ సిస్టం (ఏంఏంటీఏస్) రెండింటి రెండవ దశల ప్రాజెక్టులకు వెంటనే అనుమతులు మంజూరు చేసి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పదేళ్ల పదవీ కాలంలో రాష్ట్రంతో పాటు హైదరాబాద్ గొప్పగా అభివృద్ధి చెందిందని వద్దిరాజు రవిచంద్ర అన్నారు. రాజ్యసభలో శుక్రవారం జీరో అవర్ లో ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ... హైదరాబాద్ మహానగరంలో నెలకొన్న ట్రాఫిక్ సమస్య తెలంగాణ ప్రజల దైనందిన జీవితాలను నేరుగా ప్రభావితం చేస్తున్నాయన్నారు. కేసీఆర్ పాలనలో శాంతిభద్రతలు సజావుగా ఉండడం, చేపట్టిన సంస్కరణలు, మంత్రి కె.టి రామారావు కృషితో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు పెద్ద ఎత్తున రావడంతో ఐటీ, ఫార్మా రంగాలు పురోభివృద్ధి చెంది హైదరాబాద్ విశ్వనగరంగా రూపుదాల్చిందని ఎంపీ రవిచంద్ర వివరించారు. దీంతో, వాహనాల సంఖ్యతో పాటు రాకపోకలు బాగా పెరగడంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. తమ పార్టీ పాలనలో నగరంలో రద్దీ బాగా ఉన్న చోట్ల రోడ్ల విస్తరణ, ఫ్లైఓవర్స్, అండర్ పాసుల నిర్మాణాలు జరిగాయని వద్దిరాజు పేర్కొన్నారు. రోజురోజుకు వాహనాల రాకపోకల వల్ల ట్రాఫిక్ రద్దీ బాగా పెరిగిందని వివరించారు. ట్రాఫిక్ సమస్య కారణంగా వాహన దారులు, ప్రయాణీకులు వ్యయ ప్రయాసాలకు ఓర్చి తమ గమ్యస్థానాలకు చేరుకోవాల్సి వస్తున్నదని ఎంపీ రవిచంద్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల దైనందిన జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతున్న ఈ సమస్య సత్వర పరిష్కారానికి గాను పెండింగులో ఉన్న మెట్రో ఫేజ్ -2, ఏంఏంటీఏస్ ఫేజ్-2 ప్రాజెక్టుల నిర్మాణానికి అనుమతులతో పాటు నిధులు మంజూరు చేయాల్సిందిగా ఎంపీ రవిచంద్ర కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ప్రాజెక్టుల పనులు పూర్తవుతేనే ఎయిర్‌పోర్ట్ రూట్, ఐటీ కారిడార్, పెరుగుతున్న బయట ప్రాంతాలు సరైన రీతిలో కనెక్ట్ కావడం జరుగుతుందని ఎంపీ వద్దిరాజు వివరించారు. ఈ రెండు ప్రాజెక్టుల పనులు పెండింగులో ఉన్నందున హైదరాబాద్ మహానగరంలో ట్రాఫిక్ రద్దీ భరించలేని స్థాయికి చేరుకుంటున్నదని ఎంపీ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంలో తెలంగాణకు చెందిన కాంగ్రెస్ పార్టీ సభ్యులు.. ఎంపీ రవిచంద్ర ప్రసంగానికి అడ్డుతగిలే ప్రయత్నం చేశారు. వాహనాదారులు, ప్రయాణీకులు, పర్యాటకులు గంటల కొద్దీ ట్రాఫిక్‌లో ఇరుక్కుపోయి తమ విలువైన కాలాన్ని, డబ్బును కోల్పోవాల్సి వస్తుండడం విచారకరమన్నారు. ఈ కారణాలతో హైదరాబాద్ ఐటీ రంగంలో మందగమనంతో పాటు రిక్రూటుమెంట్స్ తగ్గించాయని, కొన్ని కంపెనీలు తమ ఉద్యోగుల సంఖ్యను కూడా తగ్గిస్తున్నాయని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. పెట్టుబడులు కూడా గత సంవత్సరాలతో పోలిస్తే తగ్గాయని, దీనివల్ల యువ ఇంజనీర్లు, కొత్త గ్రాడ్యుయేట్లు తీవ్ర ఆందోళనలో ఉన్నారని, ఉద్యోగాలు దొరక్క ఇబ్బంది పడుతున్నారని ఎంపీ రవిచంద్ర వివరించారు. హైదరాబాద్ నగరం దేశానికి ప్రముఖ ఐటీ, ఇన్నోవేషన్ హబ్ గా పేరొందిన విషయం మనందరికి తెలిసిందేనని ఆయన చెప్పారు. ఈ మహానగరం మరింత గొప్పగా ఎదగాలంటే, ప్రజా రవాణా వ్యవస్థ కూడా మరింత బలోపేతంగా రూపుదాల్చాల్సి ఉందన్నారు. ఈ దృష్ట్యా హైదరాబాదు మెట్రో ఫేజ్-2 ని వెంటనే ఆమోదించాలని, ఏంఏంటీఏస్ ఫేజ్-2 పనులు పూర్తయ్యేలా, ఐటీ రంగానికి మరిన్ని పెట్టుబడులతో పాటు ప్రోత్సాహాకాలిచ్చి ఉద్యోగావకాశాలు పెంచేలా సత్వరమే తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఎంపీ వద్దిరాజు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. **ఎంపీ రవిచంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు వినతిపత్రం :** హైదరాబాద్ మెట్రో ఫేజ్ -2, ఏంఏంటీఏస్ ఫేజ్ -2 ప్రాజెక్టులను వెంటనే చేపట్టాల్సిందిగా కోరుతూ రైల్వే మంత్రి అశ్వనీ వైష్ణవ్ ను బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పార్లమెంట్ ప్రాంగణంలో కలిసి వినతిపత్రం అందజేశారు.

# సూపర్ ఫాస్ట్ రైళ్లకు హాల్టింగ్ కల్పించండి

- రద్దయిన రైళ్లను పునరుద్ధరించండి
- రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కు ఎంపి వద్దిరాజు వినతి



**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్) :** జిల్లా కేంద్రంతో పాటు, వర్తక, వ్యాపార కేంద్రంగా ఉన్న ఖమ్మంలో పలు సూపర్ ఫాస్ట్ రైళ్లకు హాల్టింగ్ సదుపాయం కల్పించాలని, కోవిడ్ వ్యాప్తి సమయంలో జిల్లాలో రద్దు చేసిన పలు ప్యాసింజర్ రైళ్లను పునరుద్ధరించాలని రైల్వే మంత్రి అశ్విని వైష?వ్ ను బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర కోరారు. ఈ మేరకు ఆయన శుక్రవారం పార్లమెంట్ ఆవరణలో రైల్వే మంత్రిని కలిసి ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సంబంధించిన రైల్వే సమస్యలపై వినతి పత్రం అందజేశారు. బీహార్, ఢిల్లీ, రాజస్థాన్ వైపు వెళ్లే ప్రయాణికులకు సౌలభ్యంగా గయా మాస్, స్వర? జయంతి, జైపూర్ ఎక్స్ ప్రెస్ రైళ్లను ఖమ్మంలో నిలపాలని విజ్ఞప్తి చేశారు. ఇరుముడి ధరించి, అయ్యప్ప సన్నిధానం శబరిమలకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం ఖమ్మంలో కేరళ ఎక్స్ ప్రెస్ కు హాల్టింగ్ సదుపాయం కల్పించాలని కోరారు. గార్ల రైల్వే స్టేషన్లో శాతవాహన, ఇంటర్ సిటీ రైళ్లను ఆపడంతో పాటు స్టేషన్ అభివృద్ధికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.కోవిడ్ వ్యాప్తి సమయంలో ఉమ్మడి జిల్లాలో రద్దు చేసిన కాజీపేట - విజయవాడ, డోర్నకల్ - భద్రాచలం, కాజీపేట - మణుగూరు, కొల్లాపూర్ ప్యాసింజర్ రైళ్లను పునరుద్ధరించాలని, కాకతీయ ప్యాసింజర్ రైలుకు తడికలపూడి, చీమలపాడు, బేతంపూడి స్టేషన్లలో హాల్టింగ్ సదుపాయం కల్పించాలని వినతి పత్రంలో కోరారు. కాజీపేట-విజయవాడ ప్యాసింజర్ రైలు తిరుపతి వరకు పొడిగించి తిరుమల వెళ్లే భక్తుల ఇబ్బందులు తొలగించాలని, భద్రాచలం రోడ్ నుంచి సికింద్రాబాద్ కు ఉదయం పూట మరో రైలును మంజూరు చేయాలని ఎంపీ రవిచంద్ర కోరారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన రైల్వే మంత్రి తగిన చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.

## మండల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ఎక్కువగా గురువులు తక్కువ మరి చదువు ఎలా వస్తుంది: ఎర్రం శ్రీనివాస్





**ఉప్పల్ డిసెంబర్ 05 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ నాయకులు రామంతపూర్ లోని మండల ప్రాథమిక పాఠశాలను సందర్శించారు.ఈ సందర్భంగా ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు ఎర్రం శ్రీనివాస్ మాట్లాడుతూ మండల ప్రాథమిక పాఠశాల రామంతపూర్ ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు 255 విద్యార్థులు ఇక్కడ చదువుకుంటున్నారు. టీచర్లు మాత్రం నలుగురు ఈ స్కూల్ నందు ప్రి ప్రైమరీ తరగతులు ఉన్నాయి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దాలని లక్ష్యంతో పనిచేస్తున్నారు. కానీ ఈ మధ్యకాలంలో అడ్మిషన్స్ బాగా పెరిగినాయి ,ప్రభుత్వ పాఠశాలలో టీచర్స్ స్థానచలనం కావడం వల్ల ఏడు మంది టీచర్స్ ఉండాల్సిన స్కూల్ నందు నలుగురు మాత్రమే ఉన్నారు. రోజుకు 230 మందికి పైగా విద్యార్థులు చదువుకోవడానికి వస్తుంటారు. టీచర్స్ లేకపోవడం వల్ల చదువుకునే అవకాశం లేకుండా పోతుంది. విద్యా వాలంటరీ టీచర్స్ కూడా లేరు. పాఠశాలకు సొంత భవనం ఉన్నప్పటికీ క్లాస్ రూమ్లు అరకొరగా ఉన్నాయి. మధ్యాహ్న భోజనం ప్రభుత్వ సూచించిన ప్రకారం అందిస్తున్నారు. విద్యార్థులకు ఆట స్థలం లేకపోవడం వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నారు,రామంతపూర్ చిన్న చెరువులో ఉండే కొంత ప్రాంతాన్ని ఆటస్థలంగా మార్చి విద్యార్థులకు ఆట స్థలం కల్పించాలని నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, వంపు లక్ష్మణ్ , గోలి కృష్ణయ్య, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి నా ధ్యేయం, మళ్లీ అవకాశం ఇవ్వండి : కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి గోల్కొండ శైలజ-సురేష్







**ములుగు, డిసెంబర్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా మమ్మద్ గౌస్ పల్లి గ్రామ పంచాయతీలో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ప్రచారం ఊపందుకుంది. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గోల్కొండ శైలజ-సురేష్, 9వ వార్డు అభ్యర్థి మచిక రవి, 10వ వార్డు అభ్యర్థి గాజుల సునీత-సాంబయ్య ఆధ్వర్యంలో గ్రామంలోని 9వ, 10వ వార్డులలో ప్రచారం చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ మద్దతు కోరారు. ప్రచారంలో గోల్కొండ శైలజ-సురేష్ మాట్లాడుతూ నా సర్పంచ్ పదవీకాలంలో గ్రామ అభివృద్దే లక్ష్యంగా పనిచేశాను అని, రహదారుల మెరుగుదల, తాగునీటి సమస్య పరిష్కారం, డ్రైనేజ్ పనులు, వీధిదీపాల ఏర్పాటు వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేశాను అని, మీ ఆశీస్సులతో మరోసారి అవకాశం ఇస్తే మిగిలిన సమస్యలన్నింటినీ ప్రాధాన్యంగా పరిష్కరిస్తాను అని హామీ ఇచ్చారు. 9వ వార్డు అభ్యర్థి మచిక రవి, 10వ వార్డు అభ్యర్థి గాజుల సునీత-సాంబయ్యలు తమ తమ వార్డుల్లో ప్రజలను కలుసుకుని శుభ్రత, మౌలిక వసతులు, చెత్త సేకరణ, వీధిదీపాలు, తాగునీటి సమస్యలపై తక్షణ చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ప్రచార బృందానికి స్థానికులు సానుకూల స్పందన ఇవ్వడం గమనార్హం. అభ్యర్థులతో పాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చాయి. ఇంటింటికీ పర్యటనలు, ఓటర్లతో ప్రత్యక్షంగా మమేకం అవుతూ అభ్యర్థులు తమ అభివృద్ధి సంకల్పాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు ఉప్పు మొగిలి సీనియర్ నాయకులు శరబంధం కిషన్ రవీందర్ రవిశంకర్ రాజ్ కుమార్ బాలకృష్ణ కిరణ్ తోటరాజు నరేష్ మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పథకాలతోనే పోటీకి సిద్ధం



## సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు

## కాంగ్రెస్ అభ్యర్థి పోట్రు అర్జున్ రావు



**కల్లూరు, డిసెంబర్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మండల పరిధిలో ఎర్రబోయినపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు సర్పంచ్ అభ్యర్థిగా పోట్రు అర్జున్ రావు శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తుందని ఆ సంక్షేమ పథకాలే ఆసరాగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయనంద్ సహకారంతో స్థానిక నాయకత్వం మద్దతుతో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోట్రు అర్జున్ రావు అన్నారు. గడిచిన రెండేళ్లలో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకం అందని గడపలేదని, లబ్ధిదారులే కాంగ్రెస్ అభ్యర్థులకి మద్దతుగా నిలుస్తారని అన్నారు. అదే నమ్మకం,విశ్వాసం నన్ను పోటీకి నిలబెట్టిందని అన్నారు. పదేళ్లుగా రేషన్ కార్డులు లేక రేషన్ షాపులలో బియ్యం ఇవ్వక సరైన గుర్తింపు లేని సమయంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వడమే కాకుండా నిరంతర ప్రక్రియగా అందుబాటులోకి తెచ్చిందని అన్నారు. గ్రామంలో నిరుపేద కుటుంబాలలో 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, పొలం లేక దుడ్డ బియ్యం తినలేక ఇబ్బంది పడుతున్న ప్రజలకు సన్న బియ్యం ఒక వరమని అన్నారు. రైతులతో పాటు కౌలు రైతులకు బోనస్ రూపంలో ఆర్థిక చేయూత అందిస్తున్నామని అన్నారు. ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు, రైతులకు రైతు భరోసా, భీమా కల్పిస్తూ అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటున్నామని అన్నారు. ఆ సంక్షేమ పథకాలే ఆయుధంగా ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రజాక్షేత్రంలోకి వెళుతున్నానని తెలిపారు. దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగానని అన్నారు. నామినేషన్ సందర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ వారి విజయాన్ని ఆకాంక్షించారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ బాగ%శీ% నీరజ ప్రభాకర్ చౌదరి, బత్తుల రాము, పోట్రు సత్యం, ఏనుగు సత్యంబాబు, తాళ్ల వెంకటేశ్వరావు, తక్కెళ్ళ దుర్గాప్రసాద్, కాకర్ల రంగారావు, రాజబోయిన శ్రీను, సుబ్బారావు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సర్పంచ్ అభ్యర్థుల గెలిపే కాంగ్రెస్ లక్ష్యం

- రాష్ట్ర యువ నాయకులు తుమ్మల యుగంధర్ ఆదేశానుసారం విస్తృత ప్రచారం
- కోటపాడు, చిమ్మపూడి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్డెబోయిన నరసింహారావు గెలుపే లక్ష్యంగా ఎన్నికల వ్యూహం, క్షేత్రస్థాయి సమీక్ష





**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఖమ్మం జిల్లా, రఘునాథపాలెం మండలం కోటపాడు, చిమ్మపూడి గ్రామాల్లో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా రాష్ట్ర యువ నాయకులు తుమ్మల యుగంధర్ ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ నాయకులు క్షేత్రస్థాయిలో ఎన్నికల వ్యూహంలో భాగంగా విస్తృత ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ అభ్యర్థులతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్డెబోయిన నరసింహారావు శుక్రవారం క్షేత్రస్థాయి సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర యువ నాయకులు తుమ్మల యుగంధర్ ఆదేశానుసారం స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా వడ్డెబోయిన నరసింహారావు రఘునాథపాలెం మండలంలోని కోటపాడు, చిమ్మపూడి గ్రామాలలో ఎన్నికలలో అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రచార సరళిని సర్పంచ్ అభ్యర్థులతో క్షేత్రస్థాయిలో సమీక్ష నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి సర్పంచ్ స్థానాలలో కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచే విధంగా వ్యూహం ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోటపాడు, చిమ్మపూడి, సర్పంచ్ అభ్యర్థులతో కలిసి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారు శ్రీనివాస్, నాగిశెట్టి రాధాకృష్ణ, నోముల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అక్రమంగా అక్రమించుకున్న వారిని అరెస్ట్ చేసిన పోలీసులు

**- కోర్టులో హాజరుపరచగా మెజిస్ట్రేట్ జ్యూడిషియల్ కస్టడీ విధించారు**

**తొర్రూరు ప్రతినిధి, డిసెంబర్-05 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా, తొర్రూరు పట్టణంలోని గోపాలగిరి రోడ్డులో ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అక్రమం గా శుక్రవారం ఆక్రమించుకొని నిరుపేదలను తప్పుదోవ పట్టిస్తున్న సిపిఎం పార్టీ మండల పార్టీ సెక్రటరీ అయిన ఎండి యాకుబ్ ను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు. అరెస్టు చేసిన వ్యక్తిని మెజిస్ట్రేట్ జ్యుడీషియల్ రిమాండ్ విధించగా.. నిందితుడిని మహబూబాబాద్ సబ్ జైల్ కు రిమాండ్ నిమిత్తం తరలించడం జరిగింది. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో భాగంగా త్వరలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లను అక్రమంగా ఆక్రమించిన మిగిలిన వారినికూడా అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరుగుతుంది అని అన్నారు. ఈ విషయాలను తొర్రూర్ ఎస్ఐ ఉపేందర్ వెల్లడించారు.

# సిపిఎం నాయకులను జైల్లో నిర్బంధించడాన్ని ఖండిస్తున్నాం

**● సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునీగంటి రాజన్న**



**తొర్రూరు ప్రతినిధి, డిసెంబర్-05 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా, తొర్రూరు పట్టణంలోని ఇండ్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరి చేయాలని శాంతియుతంగా పోరాడుతున్న పేద ప్రజలకు అండగా నిలిచిన సిపిఐఎం నాయకులపై అక్రమ కేసులు పెట్టి జైల్లో నిర్బంధించడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత ఆరు నెలలుగా ఇండ్లు లేని నిరుపేదలు నిర్మించి ఉన్న ఇండ్లను మంజూరి చేయాలని పోరాటం చేస్తున్న వారికి ఎర్రజెండా అండగా నిలిచిందన్నారు. ఈ సందరరేలో సమస్యను పరిష్కరించే దిశగా స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి చొరవ చూపాలన్నారు. తక్షణమే అరెస్టు చేసిన నాయకులను బేసరత్తుగా విడుదల చేయాలన్నారు. చిన్నచిన్న కారణాలను సాకుగా చూపిస్తూ నాయకులను అరెస్టు చేయడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

# బీహెచ్ఈఎల్‌కు 6 ఏసి సర్వీసులు

**- డిపో మేనేజర్ ఊటుకూరి సునీత**



సత్తుపల్లి, డిసెంబర్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్) :సత్తుపల్లి నుండి బీహెచ్ఈఎల్ కు ప్రతిరోజు ఆరు ఏసి సర్వీసులను నడుపుతున్నట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ ఊటుకూరి సునీత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో సత్తుపల్లి నుండి ఏసీ సర్వీసులు ఉదయం ఒకటి రాత్రి ఒకటి మాత్రమే ఉండేవని అదనంగా నాలుగు సర్వీసులను నడుపుతున్నట్లు ఆమె ఈ సందర్భంగా తెలిపారు. సత్తుపల్లి నుండి బీహెచ్ఈఎల్ ఉదయం 7.45, 9.00, 10.00 గంటలకు, రాత్రి 9.00, 9.45, 10.30 గంటలకు ఏసీ బస్సులు ఉన్నట్లు ఆమె వివరించారు. అదేవిధంగాబీహెచ్ఈఎల్ నుండి సత్తుపల్లికి ఉదయం 8.00, 9.00, 10.00 గంటలకు... రాత్రి 9.00, 10.00, 11.00 గంటలకు ఏసీ బస్సులు ఉన్నట్లు ఆమె తెలిపారు. సత్తుపల్లి నుండి బీహెచ్ఈఎల్ వయ మహాత్మగాంధీ బస్టాండ్ హైదరాబాద్, ఎస్ఆర్ నగర్, అమీర్పేట్ , కూకట్పల్లి, మియాపూర్ క్రాస్ రోడ్డు, లింగంపల్లి, ద్వారా బీహెచ్ఈఎల్ వెళుతుంది అని అన్నారు. సత్తుపల్లి నుండి బీహెచ్ఈఎల్, బీహెచ్ఈఎల్ నుండి సత్తుపల్లి ప్రయాణించే ప్రయాణికులు ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె ఈ సందర్భంగా కోరారు.

# నిబంధనల ప్రకారం పంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు

**● పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రిటర్నింగ్ అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**





**పెద్దపల్లి, డిసెంబర్-05 (పిసిడబ్ల్యూ న్యూస్):** నిబంధనల ప్రకారం పంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ నందు పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రిటర్నింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ డిసెంబర్ 6న పిఓ, ఎపిఓ లకు శిక్షణ అందిస్తున్నామని, అదే సమయంలో ఫారం 14 అందించిన ప్రతి ఒక్కరికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించి ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలని, పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్న ఓటర్ వివరాలు ఓటరు జాబితాలో మార్క్ చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు ఆలాట్ చేసిన పోలింగ్ అధికారులందరూ విధులకు హాజరయ్యే విధంగా పర్యవేక్షించాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో అవసరమైన సామాగ్రి పంపిణీ చేసామో లేదో చెక్ చేయాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని ముందు పరిశీలించి అవసరమైన ఏర్పాటులో చేసుకోవాలని అన్నారు. పోలింగ్ నాడు ఉదయమే సిబ్బంది పోలింగ్ స్టేషన్ వద్ద చేరుకునేలా చూడాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్దే స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేసి కౌంటింగ్ కు చర్యలు చేపట్టాలని అన్నారు. కౌంటింగ్ ప్రక్రియ నిదానంగా జాగ్రత్తగా చేయాలని తొందర పడాల్సిన అవసరం లేదని అన్నారు. జిల్లాలోని మొదటి విడత పోలింగ్ నందు 4 సర్పంచ్ స్థానాలు, 210 వార్డులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగిందని, 95 గ్రామ పంచాయతీలు, 670 వార్డు లకు డిసెంబర్ 11న పోలింగ్ నిర్వహించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. పంచాయతీ ఎన్నికలు జరిగిన రోజే ఉపసర్పంచ్ ప్రక్రియ ముగిసే విధంగా చర్యలు తీసుకోవాలని, 50 శాతం కంటే ఎక్కువ వార్డు సభ్యులు అందుబాటులో ఉండేలా ముందస్తుగానే వారికి సమాచారం అందించాలని అన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నరేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కోర్టును పట్టణ పరిధిలో నిర్మించాలి

**● అధ్యక్షుడిపై అవిశ్వాస తీర్మాణం పెట్టలేదు**



**పెద్దపల్లి డిసెంబర్ 5 (పిసి డబ్ల్యూన్యూస్):** పెద్దపల్లి పట్టణ పరిధిలోనే జిల్లా కోర్టును ఏర్పాటు చేయాలని నూతన బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఠాకూర్ అజయ్ క్రాంతి సింగ్ నేతృత్వంలోని న్యాయవాదులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కోటగిరి శ్రీనివాస్ మాట్లాడుతూ మాజీ అధ్యక్షుడు లకిడి భాస్కర్ పై అవిశ్వాస తీర్మాణం పెట్టలేదని, ఆయనను తొలగించలేదని, తాత్కాలికంగా మాత్రమే అధ్యక్షుడిపై ఏడాదికాలం పాటు సస్పెన్షన్ వేటు వేశామని వివరణ ఇచ్చారు. నిబందనలకు విరుద్ధంగా సభ్యులకు సరైన సమాచారంలేకుండా వ్యక్తిగత ప్రయోజనాలకోసం పనిచేయడం వల్లే మెజారిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి లకిడి భాస్కర్ ను అధ్యక్ష పదవి నుండి తప్పించడం జరిగిందని తెలిపారు. రాఘవాపూర్ వద్ద కోర్టు నిర్మాణం చేపట్టే తీర్మాణంపై బార్ అసోసియేషన్ సభ్యులెవరు సంతకాలు చేయలేదని, మొదటి నుండి ప్రభుత్వ ప్రతిపాదనను వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. అసోసియేషన్ తో సంబందంలేని వ్యక్తులతో సంతకాలు చేయించి తీర్మాణాన్ని జిల్లా కలెక్టర్ తో పాటు ఇతర అధికారులకు మాజీ అధ్యక్షుడు లకిడి భాస్కర్ సమర్పించారని పేర్కొన్నారు. అసత్య ప్రచారాలు చేస్తే శాశ్వత బహిష్కారానికి గురికావల్సి వస్తుందని శ్రీనివాస్ హెచ్చరించారు. జిల్లా కేంద్రంలో ఎక్కడైనా కోర్టు నిర్మాణానికి తమకు అభ్యంతరం లేదని, అలా కాదని రాఘవాపూర్ లో కోర్టు ప్రతిపాదనలను అమలుచేస్తే ఎదురిస్తామని న్యాయవాదులు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సభ్యులు రెడ్డి శంకర్, బొంకూరి శంకర్, ఠాకూర్ క్రిష్ణ క్రాంతిసింగ్, మామిడిపల్లి శరత్ కుమార్, లవన్ కుమార్, రెడ్డి నర్సింగ్, తాని నరేష్, ఆసరి రమేష్ యాదవ్, ఉద్దెండ నవీన్, పాతర్ల శివ, బోండ్ల గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అమరవీరుల త్యాగాలను మర్చిపోలేము: నాగలక్ష్మి



**ఉప్పల్ డిసెంబర్ 05 (పిసిడబ్ల్యూ న్యూస్):** మలిదశ ఉద్యమకారుడు శ్రీకాంత్ చారి 16వ వర్ధంతి సందర్భంగా వారి స్వగ్రామమైన పొడిచేడులో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీకాంత్ చారి తల్లి శంకరమ్మ ఆల్ ఇండియా శ్రీ విరాట్ విశ్వకర్మ ఉమెన్స్ యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రామంతపూర్ నుండి శ్రీకాంతాచారి ఊరికి బయలుదేరి నివాళులు అర్పించారు. రామంతపూర్ డివిజన్ ఉమెన్ వింగ్ అధ్యక్షులు నాగలక్ష్మి, కార్యవర్గ సభ్యులు మాధవి తదితరులు శ్రీకాంతాచారి కి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాగలక్ష్మి మాట్లాడుతూ శ్రీకాంత్ ఆచారి ప్రాణత్యాగం ఎప్పటికీ మర్చిపోలేనిదని తెలంగాణ ఉద్యమంలో మొదటి ఆత్మబలిదానం చేసుకున్న శ్రీకాంత్ చారి ని యావత్ తెలంగాణ రాష్ట్రం ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని, శ్రీకాంతాచారి కి పద్మశ్రీ అవార్డు ఇవ్వాలని, అమరవీరుల త్యాగాలను తెలంగాణ ప్రజలు మర్చిపోరని, రేపటి తరానికి తెలంగాణ అమరవీరుల త్యాగాల ఫలితాలను తెలియజేయవలసిన బాధ్యత మనందరి పై ఉందని ఈ సందర్భంగా అన్నారు.

# విద్యాధికారులు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు ప్రతి నెల పాఠశాలలను పరిశీలించాలి

**● పాఠశాల పర్యవేక్షణలో అభ్యాసన అభివృద్ధి అమలు పై సమీక్ష నిర్వహించినజిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, డిసెంబర్-05 (పిసిడబ్ల్యూ న్యూస్):** విద్యాధికారులు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు ప్రతి నెల పాఠశాలలను పరిశీలించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాఠశాల పర్యవేక్షణలో అభ్యాసన అభివృద్ధి అమలు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పిల్లల్లో అభ్యాసనాభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడానికి మండల విద్యాధికారులు లు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు ప్రతి నెలా పాఠశాలలను పరిశీలించి, సమీక్ష చేయాలని ఆదేశించారు. పెద్దపల్లి జిల్లాలోని 14 మంది మండల విద్యాధికారులు, 36 మంది కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు, తమ పరిధిలోని పాఠశాలలలో ప్రతి నెలా మానిటరింగ్ నిర్వహించి, బోధనా ప్రక్రియలో ఉన్న లోటుపాట్లను గుర్తించి, సమీక్షా నివేదికను సిద్ధం చేసి, జిల్లా స్థాయి సమీక్షా సమావేశానికి తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి సిలబస్‌ను నిరీ?త సమయానికి పూర్తి చేయాలని, అలాగే స్టడీ అవర్స్‌ను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని కోరారు యొక్క ఆన్‌లైన్ డేటా ఎంట్రీని తక్షణమే పూర్తి చేయాలని సూచించారు. అకాడమిక్ ప్యానల్ బృందాలు ఇటీవల పాఠశాలలలో నిర్వహించిన పరిశీలనలోఉపాధ్యాయుల బోధనా తీరు,పాఠశాల నిర్వహిస్తున్న విద్యా అభివృద్ధి కార్యక్రమాలు,విద్యార్థుల కనీస అభ్యాసన సామర్థ్యం,తరగతి గదిలో గమనించిన లోపాలుఉపాధ్యాయులకు ఇచ్చిన మెరుగుదల సూచనలు అంశాలపై సమగ్ర నివేదికను పరిశీలించామని కలెక్టర్ అన్నారు.తదుపరి, ఆ సూచనలు పాఠశాలలో అమలు అయ్యి అభ్యాసన ఫలితాల్లో ఎంత మేర మెరుగుదల వచ్చింది అనే అంశాలను ఒక నెల తరువాత తిరిగి పరిశీలించాలని, అదేవిధంగా, ప్రతి పాఠశాలను నిరంతరం మానిటర్ చేస్తూ, అవసరమైన సందరరేలో ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని కలెక్టర్ అన్నారు. హెడ్మాస్టర్లతో కూడా ప్రత్యేకంగా నెలవారీ సమీక్షలు నిర్వహించి, పాఠశాల ప్రగతిపై పూర్తి వివరాలను అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో అకాడమిక్ మానిటరింగ్ అధికారి పిఎం. షేక్, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కోత, కుట్టులేని వేసేక్టమి ఆపరేషన్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**కల్లూరు డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. డాక్టర్ ప్రదీప్ బాబు, డాక్టర్ నవ్యకాంత్**



**కల్లూరు, డిసెంబర్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కోత, కుట్టులేని వేసేక్టమి ఆపరేషన్ ను మగవారు సద్వినియోగం చేసుకోవాలని కల్లూరు డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. డాక్టర్ ప్రదీప్ బాబు, డాక్టర్ నవ్యకాంత్ అన్నారు. కమీషనర్, ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, డైరెక్టర్, వైద్య ఆరోగ్యశాఖ, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు జిల్లాలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లలో మగవారి భాగస్వామ్యం పెంచాలనే ఉద్దేశ్యంతో కల్లూరు డివిజన్ డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. డాక్టర్ ప్రదీప్ బాబు ఆధ్వర్యంలో కల్లూరు ప్రాధమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ నవ్య కాంత్ లంకాసాగర్ పరిధిలో శుక్రవారం తెలగవరం సబ్ సెంటర్ నుంచి వచ్చిన వ్యక్తికి కోత, కుట్టులేని వేసేక్టమి ఆపరేషన్ చేసి 2 గంటల్లో సురక్షితంగా ఇంటికి పంపారు. జిల్లాలో ఎక్కడైనా సరే మగవారు ఆపరేషన్ కోసం సిద్ధంగా వుంటే స్పెషలిస్ట్ డాక్టర్లచే పూర్తిగా ఉచితంగా, సురక్షితమైన కోత, కుట్టులేని వాసేక్టమి ఆపరేషన్ చేయడానికి స్పెషలిస్ట్ డాక్టర్లు అందుబాటులో వున్నారని కల్లూరు డివిజన్ డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ ప్రదీప్ బాబు తెలిపారు. కుటుంబంలో స్త్రీల మానసిక, శారీరక ఉపశమనం కోసం బాధ్యతలను మగవారు పంచుకొని కుటుంబ మనుగడకోసం, సామాజిక బాధ్యతగా ముందుకు రావాలని, అతి సులువైన, సురక్షితమైన, ఎలాంటి సైడ్ ఎఫెక్ట్ లేని, మగవారి పటిమకు ఇబ్బంది కాని వేసేక్టమి ఆపరేషన్ చేయించుకోవాలని పిలుపునిచ్చారు. ఏరియా హాస్పటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేయాలి

**● కష్టపడితేనే ఉత్తమ ఫలితాలు వస్తాయి**

**● పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే క్రమశిక్షణ చర్యలు తప్పవు**

**● జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ**



**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ స్పష్టం చేశారు. శుక్రవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ... ప్రతిపక్షాలు తమ ఉనికి కాపాడుకోవడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయని కాంగ్రెస్ కార్యకర్తలు వాటిని తిప్పికొట్టే ప్రయత్నం చేయాలని, నేడు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు క్షుణ?ంగా వివరించాలని తెలిపారు. గ్రామాల్లో కాంగ్రెస్ బలంగా ఉండాలంటే గ్రామ పంచాయతీ ఎన్నికలతోనే పునాది పడాలని అన్నారు. బ్లాక్ స్థాయిలో పనిచేసే నాయకులను, కార్యకర్తలను జిల్లా నాయకత్వం, మంత్రులు గమనిస్తున్నారని కష్టపడే వారిని వారు గుర్తిస్తారని అన్నారు. మొదటి విడతలో పోలింగ్ జరిగే నియోజకవర్గాల్లో పోస్టల్ బ్యాలెట్ ఓట్లు కూడా ను గుర్తించి వారి ఓట్లు కూడా రాబట్టాలని సూచించారు. అదేవిధంగా రెండవ, మూడవ విడత పోలింగ్ జరిగే నియోజకవర్గాల్లో లోకల్ గా చర్చలు జరుపుకొని ఏకగ్రీవాలకు ప్రాధాన్యత నివ్వాలని అందుకు జిల్లా నాయకత్వ సహాయ సహకారాలు తీసుకోవాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త నాయకుడు పార్టీ నిర?యాలకు అనుగుణంగా పనిచేయాలని పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకుంటుందని అన్నారు. అదేవిధంగా అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ సూచన మేరకు టిపిసిసి ఆదేశానుసారం గ్రామాల్లో గ్రామ అధ్యక్షులు, మండలాల్లో మండల అధ్యక్షులు అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించాలని విజ్ఞప్తి చేశారు.

# జాతీయస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు గద్దల సిరి ఎంపిక

**అభినందించిన కోచ్ ఓలేటి సాంబమూర్తి, సాహితీ కళాశాల యాజమాన్యం**

**ఈనెల 25 నుండి చెన్నైలో జరగే జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ లో సిరి తన ప్రతిభను చాటనుంది**






**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తెలంగాణ రాష్ట్రం తరుపున జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ టేబుల్ టెన్నిస్ పోటీలకు ఖమ్మం సాహితీ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థిని గద్దల సిరి అత్యంత ప్రతిభను కనబరిచి శుక్రవారం జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈనెల 25వ తేదీ నుండి చెన్నై (తమిళనాడు) వేదికగా జరగనున్న ప్రతిష్టాత్మకమైన జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ లో సిరి తన ప్రతిభను చాటనుంది. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారిని గద్దల సిరి ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో నిత్యం సాధనలో తన ఆటతీరుతో జాతీయస్థాయి జట్టులో చోటు దక్కించుకోవడం ఖమ్మం జిల్లాకే గర్వకారణమని కోచ్ ఓలేటి సాంబమూర్తి అన్నారు. జాతీయస్థాయి పోటీలకు క్రీడాకారిని సిరి ఎంపిక కావడం పట్ల జిల్లా క్రీడా, యువజన అధికారి సునీల్ కుమార్ రెడ్డి, జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు బాలసాని విజయకుమార్, జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి యాస రామారావు, స్కూల్ గేమ్స్ అడ్వైజర్ సైదులు సిరిని అభినందించారు. టేబుల్ టెన్నిస్ క్రీడలో సిరిని అత్యుత్తమంగా తీర్చిదిద్దటంలో ఖమ్మం పటేల్ స్టేడియం టేబుల్ టెన్నిస్ కోచ్ సాంబమూర్తి చేసిన క ృషి, టేబుల్ టెన్నిస్ క్రీడ పట్ల ఆయనకున్న అంకితభావాన్ని సిరి తల్లిదండ్రులు ప్రత్యేకంగా కొనియాడారు. ఆయన శిక్షణలోనే తమ కూతురు సిరి ఈ స్థాయికి చేరుకున్నదని కోచ్ కు ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు. క్రీడాకారిణి గద్దల సిరి మాట్లాడుతూ... జాతీయస్థాయిలో స్థానం సంపాదించడం నా కల అని, ఆడే అవకాశం రానే వచ్చిందన్నారు. ఇది ఒక గొప్ప గౌరవంగా భావిస్తానని, అందుకు మా కోచ్ సాంబమూర్తికి నా క ృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. దీనికి క ృషి, పట్టుదల, సరైన మార్గని ర్దేశం ఎంతో అవసరమన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో చక్కని ఇండోర్ స్టేడియం, క్రీడాకారుల పట్ల ఆశక్తి కలిగిన ప్రభుత్వ అధికారులు సునీల్ కుమార్ రెడ్డి, క్రీడాకారులకు తోడ్పాటును అందించే టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బాలసాని విజయ్ కుమార్, టేబుల్ టెన్నిస్ జిల్లా కార్యదర్శి ఓలేటి సాంబ మూర్తి కోచ్ లు మాకు దొరకటం మా అద ృష్టంగా భావిస్తున్నామని వారికి క్రీడాకారుల తరుపున క ృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

# పూత దశలో మామిడి తోటలలో తీసుకోవలసిన చర్యలు

**- ఉద్యాన పంటల సాగు లాభదాయకం.**

**పంట మార్పిడి తో అధిక ఆదాయం**

**పండ్ల తోటలలో అంతర పంటలుగా కూరగాయల సాగు**





**తొర్రూరు ప్రతినిధి,డిసెంబర్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్) :**శుక్రవారం మహబూబాబాద్, డోర్నకల్, కురవి, సీరోలు, నెల్లికుదురు, తొర్రూరు మండలాలలోని పలు గ్రామాలలో సాగు చేస్తున్న మామిడి తోటలను పరిశీలించిన జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న. సీజన్ ప్రారంభం అవుతుంది కనుక మామిడి రైతులు మేలైన యాజమాన్య పద్ధతులతో పాటు సస్య రక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.మొగ్గలను ఉత్తేజపరచి తొందరగా పూత తెప్పించడానికి డిసెంబర్ 15-20ల మధ్య నీటి వసతి ఉన్న తోటల్లో పాదుల్లో తేలిక పాటి తడి ఇవ్వటం లేదా లీటరు నీటికి పొటాషియం నైట్రేట్ 10 గ్రా, ం యూరియా 5 గ్రా. చొప్పున కలిపి చెట్టుపై పిచికారి చేయడం వల్ల పూమొగ్గలు దాదాపు ఒకేసారి చిగురించి పూత త్వరగా వచ్చేలా చేయవచ్చు. పూలు వికసించకుండా చేసే తేనె మంచు పురుగులను లీటరు నీటికి 0.3 మి.లీ. ఇమిడాక్లోప్రిడ్ కలిపి పిచికారి చేయడం ద్వారా నివారించుకోవచ్చు మరియు క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. లీటరు నీటిలో కలిపి పూల గుత్తుల పై పిచికారి చేయాలి. తెల్లని పొడి లాంటి (బూడిద తెగులు) బూజు నివారణకు పూమొగ్గలు కనిపించిన దశలో లీటరు నీటికి 3 గ్రా. నీటిలో కరిగే గంధకం లేదా లీటరు నీటికి హెక్సాకొనజోల్ 2 మి.లీ. లేదా ప్రొపికొనజోల్ 1 మి.లీ. లేదా డైనోకాప్ 1 మి.లీ. చొప్పున కలిపి పూత కాడలు తడిచేలా పిచికారి చేయాలి. పూత మాడు తెగులు నివారణకు మొగ్గ బయటకు వచ్చే దశలో 3 గ్రా. కాపర్ ఆక్సీ క్లోరైడ్, పచ్చిపూత మీద 1 గ్రా. కార్బండాజిమ్ లేదా 1 గ్రా. థయోఫినైట్ మిథైల్ ను లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలని అన్నారు.మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు సాగు చేయాలని, నిత్యం రోగనిరోధక శక్తికి, ఆరోగ్యంగా ఉండటానికి పోషకాలు అందించే పండ్ల తోటలు అయిన జామ, నిమ్మ, అరటి, బొప్పాయి, సీతాఫలం, పనస, నేరేడు, అవకాడో, ఫ్యాషన్ ఫ్రూట్, కూరగాయలు, ఆకు కూరలు, మునగ, వెదురు మొదలైనవి సాగు చేయాలని తద్వారా ఎకరానికి లక్ష రూపాయలు నికర ఆదాయం పొందాలని రైతులకు విజ్ఞప్తి చేశారన్నారు. ప్రతి రైతు పొలం గట్ల మీద, పొలం చుట్టూ, పెరట్లో, ఆయిల్ పామ్, పండ్ల తోటలలో అంతర పంటలుగా, డాబాల మీద, ఇంటి ముంగిట రోజువారి కూరగాయల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, నూతన రకాల సాగు, ప్రో ట్రే లో నారు పెంపకం, ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేప పిండి, ఆముదం పిండి వాడకం, వేప నూనె పిచికారి చేయటం, పసుపు రంగు అట్టల వాడకం, సిఫారసు చేసిన ఎరువులు వాడటం, పందిరిపై కూరగాయల సాగు, ట్రెల్లిస్ మెథడ్ లో టమాటా సాగు మొదలైన పద్ధతులు పాటించాలన్నారు.

# నేడే శ్రీ మహాశక్తి దేవాలయంలో అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం...





**- పడి పూజకు సర్వాంగ సుందరంగా ముస్తాబైన శ్రీ మహాశక్తి దేవాలయం.**

**- కావేటి పరమేశ్వర్ గురుస్వామి ఆధ్వర్యంలో పడిపూజ.**

**- పడిపూజ మహోత్సవంలో పాల్గొననున్న కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్**

**కరీంనగర్,డిసెంబర్5(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ లోని ముగ్గురు అమ్మవార్లు శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతిల మహిమాన్విత దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయంలో నేడు (శనివారం) సాయంత్రం 6 గంటలకు చేపట్టే శ్రీ అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవ వేడుకల కోసం ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తాబయింది. శ్రీ శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి దివ్య ఆశీస్సులతో పడిపూజ కార్యక్రమాన్ని కావేటి పరమేశ్వర్ గురుస్వామి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ఆలయ నిర్వాహకులు విస్త ృత ఏర్పాట్లు చేశారు. పడిపూజ కార్యక్రమంలో కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ పాల్గొననున్నారు. పూజ అనంతరం స్వాములకు, వచ్చే భక్తుల కోసం ఎలాంటి లోటుపాట్లు లేకుండా అల్పాహారం ఏర్పాటు చేశారు. పడి పూజ నిర్వహించేందుకు దేవాలయంలో ప్రత్యేక వేదిక ఏర్పాటు చేసి పూలతో వైభవంగా అలంకరించారు. ఆలయాన్ని మరియు పరిసరాలను కూడా వివిధ పూలతో, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు.మొదటగా వాస్తు పూజ, గణపతి, సుబ్రహ్మణ్య మరియు తదితర దేవత షోడశోపచార పూజ, అయ్యప్ప స్వామి ప్రాణప్రతిష్ట, పడి పూజ, అయ్యప్ప స్వామికి అభిషేకం, మంత్రపుష్పం తదితర క్రతువులతో పూజలు నిర్వహించనున్నారు.స్వాములు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. **కావేటి పరమేశ్వర్ గురుస్వామి పడిపూజకు ఎంతో ప్రత్యేకత... 36వ శబరిమల యాత్ర చేస్తున్న సందర్భంగా పరమేశ్వర్ గురుస్వామి గురించి..** ఉమ్మడి కరీంనగర్ జిల్లానే కాకుండా తెలంగాణ వ్యాప్తంగా అయ్యప్ప దీక్షలో ఎంతోమందికి మాల వేయించి, దీక్షకు సంబంధించిన నియమాలు, సందేహాలను నివ ృత్తి చేసే విషయంలో కావేటి పరమేశ్వర్ గురుస్వామికి ఎంతో గుర్తింపు ఉంది. భక్తులను ఆధ్యాత్మిక మార్గంలో నడిపించి, ఉన్నత స్థితికి చేర్చడంలో కావేటి పరమేశ్వర్ గురుస్వామి కీలక పాత్ర పోషించడంతో, అనేక మంది అయ్యప్ప స్వామి భక్తులు పరమేశ్వర్ గురుస్వామిని దైవ సమానులుగా భావిస్తుంటారు. శ్రీ అయ్యప్ప స్వామి దీక్ష, సమస్త భక్తజనుల ప్రయోజనాల కోసం చేస్తున్న క ృషికి జాతీయస్థాయిలో గుర్తింపు పొంది, ఇటీవలే అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచారసభ 2025 సంవత్సరంకుగాను తెలంగాణ రాష్ట్రం నుండి పరమేశ్వర్ స్వామిని ఎంపికచేసి కాంచీపురంలో "అయ్యప్ప సేవ రత్న" అవార్డు ను కూడా అందించారు. కావేటి పరమేశ్వర్ గురుస్వామి ఆధ్వర్యంలో చేపట్టే పడిపూజకు ఎంతో ప్రాధాన్యత, విశిష్టత, నిష', సమయపాలన, క్రమశిక్షణ ఉంటుంది. పూజచేసిన, ఇరుముడికట్టిన ఎలాంటి దక్షిణ తీసుకోకుండా 36 సంవత్సరాలుగా ఉచితంగానే సేవ చేయడం విశేషం. పేద, ధనిక భేదాలు లేకుండా ఏ స్వామి పిలిచినా తమ ఇంటికెళ్లి పూజ, భజన కార్యక్రమాలు చేస్తూ సేవ చేస్తుంటారు.వ ృత్తిరీత్యా విశ్రాంత ఉపాధ్యాయుడు అయినా పరమేశ్వర స్వామి టీచర్ గా ఉన్న సమయంలో కూడా అటు స్కూలుకు, ఇటూ విద్యార్థులకు కూడా విద్యా బోధనలు నేర్పుతూ తనకు తోచిన విధంగా సేవ చేస్తూ వచ్చారు.పేద విద్యార్థుల చదువుకు ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదని తలచి పాఠశాలలకు తన మిత్రబ ృందం ద్వారా బెంచీలు, ఆర్వో ప్లాంట్, ప్రొజెక్టర్లు, అలాగే విద్యార్థులకు నోటు బుక్స్, టెక్ట్ బుక్స్ గైడ్స్, పెన్నులు కూడా అందించారు. ముఖ్యంగా పదవ తరగతి చదివే ప్రభుత్వ పాఠశాల పిల్లలకు ఉదయం మరియు సాయంత్రం స్టడీ అవర్స్ నిర్వహించి విద్యార్థులకు ఇబ్బందులు రాకుండా టిఫిన్లు మరియు స్నాక్స్ కూడా అందించి వారిని ప్రోత్సహించారు. అయ్యప్ప సేవా సమితి ఏర్పాటు చేసి ఎన్నో వేల పడిపూజలు భజనలు చేస్తూ అయ్యప్ప గురుస్వాములలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకొని నూతనంగా అయ్యప్ప మాల వేసుకొని కన్నె స్వాములకే కాకుండా వివిధ అయ్యప్ప భక్తులకు కూడా ఆదర్శంగా నిలిచారు. గతంలో అయ్యప్ప స్వామిని మరియు దీక్షాపరులను కించపరిచినప్పుడు కూడా అనేక నిరసన కార్యక్రమాలను కూడా స్వాములందరితో కలిసి నిర్వహించారు. కరీంనగర్ అయ్యప్ప దేవాలయంలో కూడా అయ్యప్ప స్వామికి లక్ష దీపార్చన, సహస్ర ఘటాభిషేకం, అయ్యప్ప స్వామి సప్తాహ నామస్మరణం లాంటి తదితర కార్యక్రమాలను అయ్యప్ప స్వామి దీక్ష పరుల సహాయ సహకారాలతో నిర్వహించారు. ఈ సంవత్సరం 36వ శబరిమల యాత్ర చేస్తున్నటువంటి పరమేశ్వర్ గురుస్వామి యావత్ అయ్యప్ప స్వాములకు ఆదర్శంగా నిలుస్తారు.

# పార్టీకి ద్రోహం చేస్తే సహించేది లేదు

- **ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్**
- **పంచాయతీ ఎన్నికల వేడి**



**సత్తుపల్లి, డిసెంబర్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్) :**సత్తుపల్లి కాంగ్రెస్ క్యాంప్ కార్యాలయంలో నేతలు ప్రెస్ మీట్ నిర్వహించి మండల గ్రామపంచాయతీల అభ్యర్థుల జాబితా విడుదల చేశారు. సత్తుపల్లి శాసనసభ్యురాలు పిసిసి ప్రధాన కార్యదర్శి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ వారి నాయకత్వంలో ఈనెల 17న జరిగే గ్రామపంచాయతీ ఎన్నికలకు 21 గ్రామపంచాయతీల అభ్యర్థులను ప్రకటించడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా ఒక రాష్ట్ర స్థాయి నాయకుడు రెబల్ అభ్యర్థులకు మద్దతు ఇస్తూ పార్టీకి ద్రోహం చేస్తున్నాడని నేతలు తీవ్రమైన ఆరోపణలు చేశారు. ఈ సందర్భంగానేతలు స్పష్టం చేస్తూపార్టీలో ఉండి పార్టీకి హాని చేసే వారికి భవిష్యత్తులో పదవి కూడా దక్కదని పార్టీ నిర్ణయమే అంతిమం అని హెచ్చరించారు.

# న్యాయమూర్తి మంద మురళినీ కలిసిన బాపట్ల కృష్ణమోహన్



**హైదరాబాద్ డిసెంబర్ 05 (పిసిడబ్ల్యూ న్యూస్):** నాంపల్లి లోని మనోరంజన్ కాంప్లెక్స్ పదవ స్పెషల్ జ్యూడీషియల్ మేజిస్ట్రేట్ కోర్ట్ న్యాయమూర్తి మంద మురళీ నీ మర్యాద పూర్వకంగా కలిసిన ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు గ్రహీత మరియు తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి బాపట్ల కృష్ణమోహన్

# అభివృద్ధి చేస్తా... ఆదరించండి

**సర్పంచ్ అభ్యర్థిగా కుక్కా సుధారాణి నామినేషన్**



**కల్లూరు, డిసెంబర్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్) :**మండల పరిధిలో రఘునాథ గూడెం గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కుక్కా రాణా సతీమణి కుక్కా సుధారాణి శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద ఆశీస్సులతో ఎన్నికల్లో పోటీ చేస్తున్నామని, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు తో ఎన్నికల్లో విజయం సాధిస్తామని అన్నారు. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ఎన్నికల్లో పోటీ చేస్తున్నామని ప్రజలు ఆదరించి గెలిపించాలని ఎమ్మెల్యే రాగమయి దయానంద్ సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో గీత కార్మికుడు మృతి

**హన్మకొండ, డిసెంబర్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్) :**హన్మకొండ హసన్ పర్తి మండలం దేవన్న పేట కు చెందిన గీత కార్మికుడు జనగాని నాగరాజు (40) శుక్రవారం పురుగుల మందు తాగి ఆత్మహత్య కు పాల్పడ్డాడు. అయ్యప్ప స్వామి మాలధారణలో ఉండగానే అతను ఆత్మహత్య చేసుకోవడం కుటుంబం లో విషాదం నెలకొంది. మృతునికి భార్య లావణ్య, కూతురు స్పందన (19), కుమారుడు మణికంఠ (17) ఉన్నారు. కొంత కాలంగా వ్యవసాయ భూమిని కౌలు చేస్తూ, గీత కార్మికుడు గా పని చేస్తూ వచ్చే డబ్బులు సరిపోక తీసుకున్న చిట్టీ డబ్బులు తిరిగి చెల్లించలేక తీవ్ర మనస్తాపం చెంది ఆత్మహత్య కు పాల్పడ్డాడని స్థానికులు తెలిపారు.





# ముగిసిన ఎస్.జి.ఎఫ్ 69వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్

**రాష్ట్రస్థాయి టీటీ ఛాంపియన్‌షిప్‌లో హైదరాబాద్ బాలురు, రంగారెడ్డి బాలికలు టైటిళ్ల కైవసం**

**జిల్లా క్రీడా, యువజన అధికారి సునీల్ కుమార్ రెడ్డి, జిల్లా టేబుల్ టెన్నిస్ అధ్యక్షులు బాలసాని విజయకుమార్, ఎస్.జి.ఎఫ్ జిల్లా కార్యదర్శి యాస రామారావు, గౌరవ సలహాదారు దేవరకొండ సైదులు**







**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్) :** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్.జి.ఎఫ్) 69వ రాష్ట్రస్థాయి అండర్-17 బాలబాలికల టేబుల్ టెన్నిస్ పోటీలు ఖమ్మంలో డిసెంబర్ 1, 2 తేదీలలో విజయవంతంగా ముగిశాయని జిల్లా క్రీడా, యువజన అధికారి సునీల్ కుమార్ రెడ్డి, జిల్లా టేబుల్ టెన్నిస్ అధ్యక్షులు బాలసాని విజయకుమార్, ఎస్.జి.ఎఫ్ జిల్లా కార్యదర్శి యాస రామారావు, గౌరవ సలహాదారు దేవరకొండ సైదులు అన్నారు. తెలంగాణ నలుమూలల నుండి వచ్చిన యువ క్రీడాకారుల నుండి అత్యున్నత నైపుణ్యం, క్రీడా స్ఫూర్తిని మూడు రోజులపాటు జరిగిన పోటీలలో ప్రదర్శించారన్నారు. రాబోయే జాతీయస్థాయి పోటీలకు రాష్ట్ర జట్టు ఎంపికకు కూడా ఈ వేదిక ఉపయోగపడిందన్నారు. టీం ఈవెంట్ ఛాంపియన్స్, టీం ఈవెంట్లలో తీవ్రమైన పోటీ జరిగిందన్నారు. తుది ఫలితాలు ఈ విధంగా ఉన్నాయి. గోల్డ్ (1వ స్థానం), సిల్వర్ (2వ స్థానం), బ్రాంజ్ (3వ స్థానం). బాలురు ... హైదరాబాద్, రంగారెడ్డి, ఖమ్మం. బాలికలు... రంగారెడ్డి, ఖమ్మం, ఆదిలాబాద్. హైదరాబాద్ బాలుర జట్టు ఫైనల్లో రంగారెడ్డిపై విజయం సాధించి గోల్డ్ మెడల్‌ను కైవసం చేసుకుని ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. బాలికల విభాగంలో, రంగారెడ్డి జట్టు అద్భుతమైన ప్రతిభను కనబరిచి ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను గెలుచుకుంది. ఆతిథ్య ఖమ్మం జిల్లా రన్నరప్‌గా నిలిచింది. జాతీయ పోటీలకు ఎంపిక నిర్దిష్ట ఎంపిక ప్రక్రియ తర్వాత, జాతీయస్థాయి పోటీలలో తెలంగాణ రాష్ట్రాన్ని ప్రాతినిధ్యం వహించడానికి ఎంపికైన క్రీడాకారులు : **తెలంగాణ రాష్ట్ర బాలుర జట్టు : దేవాన్ష్, ధర్మ తేజ, అక్షయ్, పరిటాల జ్వలిత్, అర్జున్, చంద్రహస్.** ఎంపికైన బాలికల క్రీడాకారిణులు : జాతీయ జట్టుకు ఎంపికైన అగ్రశ్రేణి క్రీడాకారిణుల జాబితాలో బి. శ్రీవిద్య, సిరి కీర్తన, అవని రెడ్డి, వైష్ణవి, బాసెట్టి సాన్వి, గద్దల సిరి ఉన్నారు. ఈ ముగింపు వేడుకలో ప్రముఖులు విజేతలకు ట్రోఫీలు, మెడల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా క్రీడా అధికారి సునీల్ కుమార్ రెడ్డి, జిల్లా టేబుల్ టెన్నిస్ అధ్యక్షులు బాలసాని విజయకుమార్, ఎస్.జి.ఎఫ్ జిల్లా కార్యదర్శి యాస రామారావు, గౌరవ సలహాదారు దేవరకొండ సైదులు హాజరై జాతీయ స్థాయిలో రాణించాలని యువ క్రీడాకారులను ప్రోత్సహించారు. జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్, జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం ద్వారా ఈ ప్రాంతంలోని యువతలో క్రీడను ప్రోత్సహించడానికి గణనీయంగా దోహదపడింది.

## తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితకు కలసిన రంగు శేఖర్ గౌడ్



**ఉప్పల్ డిసెంబర్ 05(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ జాగృతి అధ్యక్షులు కల్వకుంట్ల కవిత ను కలిసిన ఆర్కే బిల్డర్ అండ్ డెవలపర్స్ రంగు శేఖర్ గౌడ్, జనం బాట కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ కి విచ్చేసిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ను కలిసి సమస్యలను విన్నవించిన రంగు శేఖర్ గౌడ్, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక తెలంగాణలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చాలా బాగుండేనని, ఇప్పుడు రియల్ ఎస్టేట్ వ్యాపారం అంటేనే భయమేస్తుందని,ఇప్పుడు ఉన్న ప్రభుత్వం ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నారని, మధ్యతరగతి ప్రజలు చాలా ఇబ్బందుల్లో ఉన్నారని, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వం పై ఉన్నదని, రామంతపూర్ డివిజన్లో సమస్యల పై కవితకు రంగు శేఖర్ గౌడ్ వివరించారు.

# మంత్రి గ్రామంలో సర్పంచ్ ఏకగ్రీవం

**● గ్రామ అభివృద్దే లక్ష్యం ● కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి**





**కల్లూరు, డిసెంబర్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్వగ్రామం అయిన నారాయణపురం గ్రామపంచాయతీ ఏకగ్రీవమైనది. శుక్రవారం మంత్రి పొంగులేటి స్వగృహం లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పొంగిలేటి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ నారాయణపురం గ్రామపంచాయతీ ఎస్సీ జనరల్ కావడంతో గ్రామంలో పెద్దలందరూ కలసి ఏకాభిప్రాయం ద్వారా సర్పంచ్ అభ్యర్థిగా ఒక్క నామినేషన్ దాఖలు చేయడం జరిగిందని తెలిపారు. మంత్రి పొంగిలేటి అభ్యర్థిగా కాంగ్రెస్ గ్రామ సర్పంచ్ గా గొల్లమందల వెంకటేశ్వర్లు ను ఏకగ్రీవంగా చేయడం జరిగిందని అన్నారు. మోడల్ గ్రామపంచాయతీలలో నారాయణపురం గ్రామమును ప్రథమ స్థానంలో ఉంచాలని అన్నారు. గ్రామ అభివృదే లక్ష్యంగా కలసి పనిచేస్తామని అన్నారు. గ్రామంలో ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇళ్లతోపాటు హాస్పటల్, సబ్ స్టేషన్ ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. గ్రామంలో ట్యాంకును ఆహ్లాదకరమైన సుందరీకరణ తో టూరిజం స్థలంగా మార్చాలని అన్నారు. గ్రామంలో డ్రైనేజ్ సిస్టం, లింకు రోడ్డులు కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయబోతున్నామని దీనికి మన మంత్రివర్యులు శ్రీనివాస్ రెడ్డి ఎంతగానో సహకరిస్తారని ఆశిస్తున్నాం అని అన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఏకగ్రీవంగా గెలుపొందిన గ్రామ సర్పంచ్ ప్రథమ పౌరుడు గొల్లమందల వెంకటేశ్వర్లు ను రాష్ట్ర నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి అభినందిస్తూ శాలువాతో ఘనంగా సన్మానించారు. గ్రామ సర్పంచిగా మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఉప సర్పంచ్ గా బిజెపి అభ్యర్థి ఏకగ్రీవం అయినది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, బైర్ల కృష్ణ, గొల్లమందల రవికాంత్, మారుతి వెంకటేశ్వర్లు, నల్లగట్ల గోపాల్ రావు, సైదులు, ప్రశాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి కోసమే ఎన్నికల్లో పోటీ

**● సర్పంచ్ అభ్యర్థిగా బూదాటి గీత**

**● అవకాశం ఇస్తే గ్రామంలో మరింత అభివృద్ధి**



**కల్లూరు, డిసెంబర్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్) :** అవకాశం ఇస్తే గ్రామాన్ని మరింత గా అభివృద్ధి చేస్తామని, గ్రామ అభివృద్ధి కోసమే ఎన్నికల్లో పోటీ చేస్తున్నామని కాంగ్రెస్ సీనియర్ నాయకులు బూదాటి నారపరెడ్డి అన్నారు. మండల పరిధిలో చిన్న కోరుకొండి గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూదాటి నారపరెడ్డి సతీమణి భూదాటి గీత స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆశీస్సులతో శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొని బూదాటి గీతను గెలిపించి, గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి బూదాటి నారపరెడ్డి గీత మాట్లాడుతూ తరతరాలుగా కాంగ్రెస్ పార్టీలోనే ఉంటున్నామని, నమ్ముకున్న వారి కోసమే పని చేశామని 50 ఏళ్లుగా గ్రామ ప్రజల అండదండతో రాజకీయాల్లో ఉంటూ గ్రామ అభివృద్ధికి పాటుపడ్డామని,పంచాయతీ ఎన్నికల్లో గెలిపిస్తే రానున్న కాలంలో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ప్రతి కుటుంబానికి అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్యవైశ్య మహాసభ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పసుమర్తి చందర్రావు,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# 12 హామీలతో హాట్ టాపిక్









**సర్పంచ్ అభ్యర్థిగా కొండపల్లి నామినేషన్**

**వినూత్న ప్రచారం ప్రజల్లో ఆశలు**

**పారదర్శకత భరోసాకు నిదర్శనం**

**కల్లూరు, డిసెంబర్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్) :** స్థానిక ఎన్నికల సందడి జోరుగా కొనసాగుతుంది. గ్రామ సర్పంచ్ అయ్యేందుకు రాజకీయ నేతలు పడుతున్న కష్టాలు అంత ఇంత కాదు. ఖమ్మం జిల్లాలో ఓ అభ్యర్థి అయితే వినూత్నంగా ఏకంగా 100 రూపాయల బాండ్ పేపర్ పై 12 హామీలతో సంతకం చేసి గ్రామస్తుల ముందుకు రావాటానికి సిద్దం అయ్యాడు. ఆ 100 రూపాయాల బాండ్ పేపర్ లో 12 హామీలు ఇప్పుడు ఆ గ్రామంలో ఎక్కడ ఇద్దరు కుర్చున్న ఆ బాండ్ పేపర్లో హామీల గురించే ప్రస్థావన వస్తుంది. దీంతో ఆ గ్రామంలో బాండ్ పేపర్ హామీలతో బంపర్ ఆఫర్ గా హాట్ టాఫిక్ గా మారింది. ఖమ్మం జిల్లా కల్లూరు మండలం పేరువంచ గ్రామంలో సర్పంచ్ ఎన్నికలు కొత్త పుంతలు తొక్కుతుంది. గ్రామ సర్పంచ్ అయ్యేందుకు రాజకీయ నేతలు పడుతున్న కష్టాలు అంత, ఇంత కాదు. ఏకగ్రీవం కోసమైతే ఏకంగా విలువైన భూములు, భారీగా డబ్బులు సమర్పించుకుంటున్నారు. కానీ ఓ అభ్యర్థి మాత్రం ఇందుకు బిన్నంగా హామీల పేరుతో ఏకంగా 100 రూపాయాల బాండ్ పేపర్ పై 12 హామీలతో సంతకం చేసి ప్రజల ముందుకు వెళ్తున్నాడు. తనను సర్పంచ్ గా ఎన్నుకుంటే గ్రామానికి ఏం ఏం చేయగలనో ఓ మేనిఫెస్టో సిద్ధం చేసుకున్నాడు సర్పంచ్ అభ్యర్థి కొండపల్లి శ్రీనివాసరావు ఏకంగా గ్రామ అభివృద్ధి, సంక్షేమం కోసం 100 రూపాయాల బాండ్ పై సంతకం చేసి 12 హామీలతో సర్పంచ్ పదవీ కోసం గ్రామస్తుల ముందుకు వెళ్ళనున్నాడు. 12 హామీలతో కూడిన బాండ్ పేపర్ ఇప్పటికే సోషల్ మీడియాలో వైరల్ అవ్వటంతో పేరువంచ గ్రామంలో ప్రతి ఇంటికి చెరుకోవటంతో సర్పంచ్ అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ కు ప్రజల నుంచి మద్దతు బాగానే వస్తుంది. ఆ గ్రామంలో ప్రజల సమస్యలను స్వంతముగా భావించి వాటి పరిష్కారం కోసం ఏదైనా చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్న ఆయన, తన వినూత్న ప్రచారంతో ప్రజల్లో నూతన ఆశలు రేకెత్తిస్తున్నారు. ఇప్పటికే గ్రామ సమస్యలపై లోతైన అధ్యయనం చేసిన సర్పంచ్ అభర్ధి కొండపల్లి శ్రీనివాసరావు, వాటి పరిష్కారానికి సంబంధించిన హామీలను రూ.100 బాండ్ పేపర్‌పై ముద్రించి ప్రజల చేతుల్లో అందించడం ద్వారా గ్రామంలో పారదర్శకతకు, భరోసాకు నిదర్శనంగా నిలిచారు. ప్రజల సంక్షేమం కోసం అంకిత భావంతో పనిచేసే నాయకుడిగా గ్రామంలో గుర్తింపు పొందుతున్నారు. ప్రధానాంగా కోట్ల విలువైన పంటలను నాశనం చేస్తూ సంవత్సరాలుగా రైతులను ఇబ్బంది పెడుతున్న కోతుల సమస్యను ఏంత ఖర్చైనా పెట్టి శాశ్వతంగా పరిష్కరిస్తానని ఆయన 100 రూపాయల బాండ్ పేపర్ పై మొదటి హామీతోనే రైతుల్లో విశేష స్పందన వస్తుంది. అలానే పేద కుటుంబాల ఆడపిల్లల పెళ్లికి రూ. 25,116 సహాయం, గృహ ప్రవేశాలకు రూ. 10,116, ప్రసవాలకు ఆర్థిక అండ వంటి హామీలతో మహిళ ఓటర్ల విశేషంగా ఆకట్టుకున్నట్లు తెలుస్తుంది. అలానే గ్రామంలోని వ్యవసాయ కూలీలకు, ముఠాలకు ప్రమాద భీమా, ఇన్సూరెన్స్ సదుపాయాలు స్వంత నిధులతో అందిస్తానని,అదే విధంగా అత్యవసర వైద్య చికిత్స కోసం అవసరమైన వారికి ఆర్థిక సాయం, గ్రామ చెరువుల పూడికతీత, కాలువల మరమ్మత్తులు, సాగునీటి అందుబాటును పెంచేందుకు నాగార్జునసాగర్ నీటిని గ్రామ చెరువులకు మళ్లించే లక్ష్యసాధన వినాయక చవితి, దసరా వేడుకలకు ఉచిత విగ్రహాలు, క్రైస్తవ చర్చీలకు క్రిస్మస్ సహాయం, ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా వంటి మెనిఫెస్టో తో ఉన్న 100 రూపాయాల బాండ్ పేపర్ ఇప్పుడు ఆ గ్రామంలో హాట్ టాపిక్ గా మారింది. బాండ్ పేపర్ లో ఇచ్చిన 12 హామీలే కాకుండా విపత్తులు వచ్చినప్పుడు పేద ప్రజలకు అండగా ఉంటాను అని వారి వారి అవసరాల బట్టి అదుకుంటా అని హామీ ఇస్తున్నారు. అంతేకాక ప్రతి నెలా గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించి వైద్య పరీక్షలు, ఉచిత మందుల పంపిణీ చేస్తానని ఆ గ్రామానికి వరాల జల్లు కురిపియటంతో ఈ రోజు నామినేషన్ వేస్తున్న ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ తన మాతృమూర్తి కొండపల్లి ఇందిర కాళ్లకు నమస్కారం చేసి ఆశీస్సులు అందుకున్నారు. తన అన్న కొండపల్లి రాధాకృష్ణ వదిన సాహాయ సహకారాలతో మద్దతుగా ప్రజలు భారీగా తరలివచ్చారు. నామినేషన్ కు ముందుగా భారీగా తరలి వచ్చిన ప్రజలతో కలిసి పేరువంచ గ్రామంలో ఉన్న అభయాంజనేయ స్వామి దేవాలయంలోకి వెళ్లి ఆయన ఆశీస్సులు, ముగ్గ వెంకటాపురం గ్రామములో ఉన్న రామాలయంలోకి వెళ్లి దైవ దర్శనం చేసుకున్నారు. అయితే ప్రజలు కూడా ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థి కొండపల్లి శ్రీనివాసరావుకే మద్దతుగా ఉన్నట్లు తెలుస్తుంది. ఇలాంటి హామీలతో ఎవ్వరూ ఇప్పటి వరకు రాలేదని ఇప్పుడే కొత్తగా మా గ్రామంలో వినూత్నంగా బాండ్ పేపర్ పై సంతకం చేసి మా ముందుకు రావటం ఆనందంగా ఉందని స్థానికులు తెలుపుతున్నారు.

# ఏసీబీకి చిక్కిన హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్

**హన్మకొండ,డిసెంబర్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్) :** హన్మకొండ అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి ఎసిబికి చిక్కారు. ఆయన వద్ద పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ 60 వేల లంచం తీసుకుంటూ వలపన్ని పట్టుకున్నారు. ఆయన విచారించి మరో అసిస్టెంట్ గౌస్ ను కూడా అదుపులోకి తీసుకున్నారు. ముగ్గురిపై ఎసిబి అధికారులు కేసు నమోదు చేశారు. హనుమకొండ అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఇన్చార్జి డీఈవో గా పని చేస్తున్నారు. హన్మకొండ పరిధిలోని ఒక పాఠశాల అనుమతి పునరుద్ధరణకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకున్నారు. నెల రోజులు అయిన పునరుద్ధరణ కాలేదు. ఎం ఈ వో తర్వాత ఇంచార్జి డి ఈ వో ను కలిశారు. అనుమతి రాలేదు. విద్యాశాఖ కార్యాలయంలోని గౌస్ ను కలువగా లక్ష రూపాయలు ఇవ్వాలని కోరారు. శుక్రవారం విద్యాశాఖ కార్యాలయంకు వెళ్లగా మనోజ్ ను కలిసాడు. అక్కడి నుంచి కలెక్టరేట్‌కు వెళ్లారు. కలెక్టరేట్ వెనుక భాగంలో 60000 లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు మనోజ్ ను పట్టుకున్నారు. ఆయన ద్వారా వివరాలు సేకరించి ఆయనతో పాటు మరో జూనియర్ అసిస్టెంట్ తో పాటు విచారించి అదనపు కలెక్టర్ తో పాటు ముగ్గురిపై కేసు నమోదు చేశారు. వీరు ముగ్గురిపైన కేసు నమోదు చేశామని శనివారం ఎసిబి కోర్టులో ప్రవేశ పెడుతామని డీఎస్పీ సాంబయ్య తెలిపారు. పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నామన్నారు. గతంలో నల్గొండ లో ఆర్ డి వో గా ఉన్నపుడు ఆదయంకు మించి ఆస్తుల కేసు నమోదు అయ్యింది అన్నారు. జనగాం లో ఉన్నపుడు భూసేకరణ పై చాలా ఆరోపణలు వచ్చాయన్నారు. వీటన్నింటిపై దర్యాప్తు చేస్తామని తెలిపారు. ఈ కేసులో ఇన్స్పెక్టర్లు ఎల్. రాజు, ఎస్ రాజు, ఖమ్మం అధికారులు పాల్గొన్నారని తెలిపారు. హన్మకొండ కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ స్థాయి అధికారి ఎసిబికి చిక్కడం కలకలం సృష్టించింది. రెవెన్యూ, విద్యాశాఖ తో పాటు ఇతర శాఖలకు ఇన్చార్జిగా ఉన్న అధికారి ఎసిబి కి చిక్కడం అధికారులు ఉలిక్కి పడ్డారు. రెవెన్యూ కు సంబంధించి పలు భూములకు సంబంధించి పలు ఆరోపణలు ఉన్నాయి. మూడు నెలల క్రితం ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో తహిసీల్దార్ ను పట్టుకున్నారు. ఆ కేసులో ఊహించని రీతిలో ఆస్తులు బయటపడ్డాయి.



## గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సెక్షన్ 163 యాక్ట్ అమలు: పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఈ నెల 11 నుండి నిర్వహించనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని మొదటి విడత పోలింగ్ జరిగే కొణిజర్ల, రఘునాథపాలెం, బోనకల్లు, వైరా, చింతకాని, మధిర, ఎర్రుపాలెం మండలలో సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ యాక్ట్ అమలులో ఉంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.డిసెంబర్ 9 సాయంత్రం 5:00 గంటల నుండి డిసెంబర్ 22 ఓట్ల లెక్కింపు, ఫలితాలు ప్రకటించే వరకు అంక్షాలు అమలులో వుంటాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలు ఐదుగురు కంటే ఎక్కువ మంది గుంపులుగా ఉండరాదని పేర్కొన్నారు. అదేవిధంగా ఎవరూ రెచ్చగొట్టేవిధంగా వ్యాఖ్యలు చేయడం, కవ్వింపు చర్యలకు పాల్పడటం చేయరాదని సూచించారు. ఎవరైనా ఎన్నికల నియమాలను ఉల్లంఘించినా, అతిక్రమించినా, చట్ట వ్యతిరేకంగా ప్రవర్తించినా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎక్కడైనా డబ్బు, మద్యం ఉచిత కానుకల ద్వారా ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడంతో పాటు ఓటర్లను భయబ్రాంతులకు గురి చేయకూడదని తెలిపారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసు, ఫారెస్ట్, కేంద్ర బలగాలు హోంగార్డులు, ఎస్పీఓ లకు నిషేధ ఆంక్షలు నుంచి మినహాయింపు వుంటుందన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను సిద్ధం చేశామన్నారు. ఎన్నికలలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ యాక్ట్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమీషనర్ తెలిపారు. ఎన్నికల నియమ నిబంధనలు పాటిస్తూ... పారదర్శక ఎన్నికల నిర్వహణకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని అన్నారు. పోలింగ్ సందర్భంగా ఓటర్లకు భద్రత రీత్యా ఎలాంటి సమస్యలు ఎదురైన డయల్ 100కి ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. ఐదుగురు కంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడటం, ఊరేగింపులు చేయడం నిషేధం. పోలింగ్ కేంద్రాలకు కిలోమీటర్ దూరం వరకు ఆత్మరక్షణ పేరుతో కర్రలు, తుపాకులు, మారణాయుధాలతో సంచరించడం నిషేధం. బహిరంగ ప్రదేశాల్లో షామియానాలు, పందిళ్లు వంటి తాత్కాలిక నిర్మాణాలు చేపట్టడానికి అనుమతి లేదు. ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆంక్షల సమయంలో మైకులు, స్పీకర్ల ద్వారా పాటలు పెట్టడం, ప్రజలను ఉద్దేశించి ప్రసంగాలు చేయడం నిషిద్ధం. వ్యక్తులు, వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే ప్లకార్డులు, చిత్రాలు, గుర్తులు ప్రదర్శించడం, చట్టబద్ధమైన అధికారానికి భంగం కలిగించే లేదా ధిక్కరించే నేరానికి దారితీసే అవకాశం ఉన్న ఏదైనా ప్రసంగం నిషేధం ఉంటుందని పోలీస్ కమిషనర్ తెలిపారు.

## పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తిచేయాలి

**•సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామారావు • రఘునాథ పాలెం మండల ఎంపీడీవో కార్యాలయాన్ని తనిఖీ చేసిన సాధారణ ఎన్నికల పరిశీలకులు**





**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్) :** పంచాయతీ ఎన్నికలు పగడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీ చరణ్ సుదామారావు అన్నారు. సాధారణ ఎన్నికల పరిశీలకులు, రఘునాథపాలెం మండల ఎంపీడీవో కార్యాలయాన్ని, పోలింగ్ కేంద్రాలను శుక్రవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామా రావు మాట్లాడుతూ.. ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. రిటర్నింగ్ అధికారులు సైలెన్స్ పీరియడ్ లో పాటించాల్సిన నిబంధనలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు, అభ్యర్థులకు సమాచారం అందించాలని, స్థానికేతరులు వెళ్లేలా చూడాలని అన్నారు. పోలింగ్ నిర్వహణకు డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలని, విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బందికి అవసరమైన ఏర్పాట్లు కల్పించాలని అన్నారు. పోలింగ్ రోజు పోలింగ్ సిబ్బంది సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని, పోలింగ్ సజావుగా జరిగే విధంగా విధులు నిర్వహించాలని, వల్నరబుల్ పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహించాలని అన్నారు. ఈ పర్యటనలో పరిశీలకుల వెంట రఘునాథపాలెం మండల తహసీల్దార్ శ్వేత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆశీస్సులతో సర్పంచ్ అభ్యర్థిగా నాగమణి



**కల్లూరు, డిసెంబర్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్) :**మండల పరిధిలో పెద్దకొరుకోండి గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆశీస్సులతో శుక్రువారం దేవవరపు నాగమణి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భముగా గ్రామం నుండి అభిమానులతో కలిసి భారీ ర్యాలీలో పాల్గొని నామినేషన్ కేంద్రానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే రాగమయి దయానంద్ ఆశీస్సులతో ఎన్నికల్లో పోటీ చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు చేస్తున్న అభివృద్ధి తో పాటు గతంలో గ్రామానికి చేసిన అభివృద్ధి పనులే మమ్ములను గెలిపిస్తాయని దీమావ్యక్తం చేశారు. సర్పంచ్ అభ్యర్థితో పాటు వార్డు సభ్యులు కూడా నామినేషన్ దాఖలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## అత్యంత ప్రాధాన్యతతో అంధుల పాఠశాల నిర్మాణాన్ని పూర్తిచేయాలి

**విద్య, భద్రత, నైపుణ్యాభివృద్ధి కోసం ఆధునిక వసతులతో ప్రత్యేక స్కూల్ నిర్మాణం**

**అంధ విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా మౌళిక సదుపాయాల ఏర్పాటు**

**ఖమ్మం జెడ్పీ సెంటర్ లోని నిజాంపేట ప్రాథమిక పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న అంధుల ప్రత్యేక స్కూల్ నిర్మాణ పనులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్) :** అంధుల విద్యాభివృద్ధి కోసం అత్యున్నత ప్రమాణాలతో ప్రత్యేక పాఠశాలను ఏర్పాటు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం జెడ్పీ సెంటర్ లోని నిజాంపేట్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక అంధుల పాఠశాల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిర్మాణ పనులను క్షుణ్ణంగా పరిశీలించి భవన నిర్మాణ నాణ్యత, ప్రహారీ గోడ గేట్, ప్రవేశ మార్గాలు, అంతర్గత గదుల రూపకల్పన, ఆర్కిటెక్చర్ ఆకృతిని విషయ నిర్ధారణతో మానిటర్ చేశారు. తరగతి గదులు, నైపుణ్యాభివృద్ధి కోసం ఏర్పాట్లు, మ్యూజికల్ పార్క్, సదుపాయాల నమూనా మ్యాప్‌లు, డిజైన్ ఫోటోలను పరిశీలించి కలెక్టర్ పలు సూచనలు చేశారు. అంధులు పాఠశాలలో ప్రవేశించిన క్షణం నుంచి బయటికి వెళ్లే వరకు పూర్తిస్థాయి భద్రత, సౌలభ్యం లభించేలా నిర్మాణంలో ప్రతిదీ ఖచ్చితత్వంలో ఉండాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. అంధుల విద్యా అవకాశం దృష్ట్యా ప్రత్యేక పాఠశాల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తూ, పనులను వేగవంతం చేసి అత్యుత్తమ నాణ్యతతో పూర్తి చేయాలని అన్నారు. అంధ విద్యార్థులు స్వతంత్రంగా కదలాడేందుకు వీలుగా పాఠశాలను పూర్తిగా బారియర్ ఫ్రీ విధానంలో నిర్మించాల్సిన అవసరం ఉందని అన్నారు. పాఠశాల అంతటా టాక్టైల్ పాత్‌లు, గైడింగ్ రైలింగ్స్, రఫ్–సర్ఫేస్ మార్గాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పాఠశాలలో ఏర్పాటు చేయనున్న సెన్సరీ రూమ్, సెన్సరీ గార్డెన్ అంధ విద్యార్థులలో స్పర్శ, శబ్దం, వాసన, దిశ అవగాహన వంటి సామర్థ్యాలను పెంచుతాయని కలెక్టర్ వివరించారు. హైదరాబాద్ లాంటి ప్రత్యేక విద్యా మోడళ్లను ఆధారంగా తీసుకుని ఈ సదుపాయాలు ఏర్పాటుచేయాలని సూచించారు. అంధ విద్యార్థులకు పాఠశాలలో బ్రెయిల్ లిపి పుస్తకాలు, ఆడియో బుక్స్, లెర్నింగ్ డివైజ్‌లు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని అన్నారు. నేటితరానికి అనుగుణంగా అంధుల్లో ముఖ్యమైన నైపుణ్యం, కంప్యూటర్ స్కిల్స్ కోసం ల్యాబ్‌ను స్మార్ట్ టెక్నాలజీతో ఏర్పాటు చేయాలని తెలిపారు. విద్యార్థులు సాఫ్ట్‌వేర్ స్క్రీన్ రీడర్లు, డిజిటల్ లెర్నింగ్ మాడ్యూల్స్ ద్వారా పాఠాలు నేర్చుకునేలా వాతావరణం ఉండాలన్నారు. విద్యుత్ సరఫరా విషయంలో ప్రమాదావకాశం లేకుండా చైల్ట్–సేఫ్ స్విచ్‌లు, హై క్వాలిటీ వైరింగ్, అనుకూలమైన లైటింగ్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని అన్నారు. అంధ విద్యార్థుల కోసం ప్రత్యేకమైన డెస్కులు, కుర్చీలు, నేర్చుకునే పరికరాలు వినియోగించాలన్నారు. అంధుల పాఠశాల పూర్తయిన తర్వాత ఖమ్మం జిల్లాలోని అంధ విద్యార్థులకు ఇది ఒక ఆధునిక విద్యా కేంద్రంగా నిలువాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆశాభావం వ్యక్తం చేశారు. కలెక్టర్ వెంట జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, పంచాయతీరాజ్ ఇఇ మహేష్ బాబు, ఏఈ చిరంజీవి, సంబంధిత విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సైనిక అమరవీరుల కుటుంబాల కోసం ప్రతిపౌరుడు చేతులు కలపాలి

**- సైనిక సంక్షేమం కోసం అందించే సహాయం ఎప్పటికీ మరువలేని సేవ**

**జిల్లా ప్రజలంతా ఉదారంగా సహకరించాలని పిలుపునిస్తూ.. ఫ్లాగ్ డే ఫండ్‌కు తనవంతు విరాళం అందించిన జిల్లా కలెక్టర్**







**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మన దేశం నేడు శాంతి, భద్రతలతో ముందుకు సాగుతున్నదంటే, అది సైనికుల త్యాగం వల్లే సాధ్యమవుతుందని, సైనిక అమరవీరుల కుటుంబాలను ఆదుకోవడం మనందరి నైతిక బాధ్యత అని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. దేశ రక్షణలో ప్రాణత్యాగం చేసిన సైనికుల కుటుంబాల సంక్షేమం కోసం సేకరించే సాయుధ దళాల పతాక దినోత్సవం నిధికి శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో, జిల్లా కలెక్టర్, దేశభక్తి చిహ్నమైన రిబ్బన్ ఫ్లాగ్ ను స్వీకరించి తన వంతు విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. దేశ సరిహద్దుల్లో విధులు నిర్వర్తిస్తూ ప్రాణత్యాగం చేస్తున్న సైనికుల కుటుంబాల సంక్షేమంకోసం నిర్వహించే ఫ్లాగ్ డే ఫండ్ సేకరణకు స్వచ్ఛందంగా ప్రజలు సహకరించాలని అన్నారు. సైనికులు దేశం కోసం ప్రాణాలను అర్పించినప్పుడు, వారి కుటుంబాలు కష్టాల్లో పడకుండా చూడటం ప్రతి పౌరుడి కర్తవ్యమూ కావాలన్నారు. మనం ఇచ్చే చిన్న సహాయం ఒక సైనికుని కుటుంబానికి ఆశగా మారుతుందని, సామర్థ్యాన్ని బట్టి ఎంతైనా ఈ నిధికి అందించాలని కోరారు. సాయుధ దళాల పతాక దినోత్సవం నిధి పూర్తిగా అమరవీరుల కుటుంబాలు, విధి నిర్వహణలో గాయపడ్డ జవాన్లు, వికలాంగులైన రిటైర్డ్ సైనికులు, వృద్ధ సైనికుల సంక్షేమ కార్యక్రమాలకు పారదర్శకంగా వినియోగించబడతాయని తెలిపారు. విద్యా, వైద్య సహాయం, పించన్లు, పునరావాస చర్యలు మొదలైన కార్యక్రమాల్లో ఈ నిధులు కీలక పాత్ర పోషిస్తాయి అని కలెక్టర్ వివరించారు. జిల్లాలోని ప్రభుత్వ శాఖలు, విద్యాసంస్థలు, వ్యాపారులు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు, సాధారణ ప్రజలు ఫ్లాగ్ డే ఫండ్ కార్యక్రమానికి విస్తృతంగా సహకరించాలని కోరారు. గ్రామ, మండల స్థాయిలో కూడా అధికారులు ప్రజల్లో అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. అమరవీరుల కుటుంబాల కోసం అందించే సహాయం ఎప్పటికీ మరువలేని సేవ అని, ఇది మనం అందించే వారి త్యాగానికి కృతజ్ఞత అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ అధికారి యం. చంద్రశేఖర్, ఇసిహెచ్ఎస్ ఓఐసి వింగ్ కమాండర్ సురేంద్ర, ఎస్. అనూష, కళావాసు, వీరబాబు, సాయికుమార్ మాజీ సైనిక సంక్షేమ సంఘ అద్యక్షులు సుభాని, కృష్ణమూర్తి, మాజీ సైనికులు గోపాల రావు, ఎస్ యం అరుణ్, హనుమంత రావు, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


## ఎన్నికల నిర్వహణలో సూక్ష్మ పరిశీలకుల పాత్ర ఎంతో కీలకం



**గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా పరిశీలకులు శివ కుమార్ నాయుడు**

**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో మైక్రో అబ్జర్వర్లకు ఎన్నికల విధుల నిర్వహణపై శిక్షణ కార్యక్రమం**

**హన్మకొండ, డిసెంబర్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఎన్నికల నిర్వహణలో సూక్ష్మ పరిశీలకుల పాత్ర ఎంతో కీలకమని గ్రామ పంచాయతీ ఎన్నికల జిల్లా పరిశీలకులు శివ కుమార్ నాయుడు అన్నారు.పంచాయతీ ఎలక్షన్స్ లో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సూక్ష్మ పరిశీలకుల శిక్షణ కార్యక్రమం నిర్వహించడమైనది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి హన్మకొండ జిల్లా సాధారణ పరిశీలకులు సీనియర్ ఐఏఎస్ అధికారి శివకుమార్ నాయుడు మాట్లాడుతూ సాధారణ పరిశీలకులు ఎలక్షన్ కమిషన్కు కన్నుల వంటి వారు అని వీరి ద్వారానే ఎలక్షన్ కమిషన్ ఎన్నికల ప్రక్రియను చూస్తుందని తెలిపారు. సాధారణ పరిశీలకులు సూక్ష్మ పరిశీలకుల ద్వారానే ఎన్నికల ప్రక్రియను పరిశీలిస్తారని తెలిపారు. అందువల్ల సూక్ష్మ పరిశీలకులు ఎన్నికల రోజు తగు జాగ్రత్తలతో ఉండి, ఎన్నికల ప్రక్రియలో జరిగే ప్రతి అంశం నిబంధనల ప్రకారం జరుగేలా పరిశీలించాలని, వాటికి సంబంధించిన రిపోర్టులను తయారు చేయాలని, అదేవిధంగా ఓట్ల లెక్కింపు కార్యక్రమం, ఉపసర్పంచ్ ఎన్నిక మొదలగునవి ఎలక్షన్ కమిషన్ నిబంధన ప్రకారం జరిగేలా పరిశీలించాలని, వాటికి తగు నివేదికలను సాధారణ పరిశీలకులకు అందించాలని, ఒకవేళ ఎక్కడైనా ఎన్నికల ప్రక్రియలో నిబంధనలను పాటించకపోవడం లేదా ఏవైనా అవాంతరాలు ఏర్పడినట్లయితే అట్టి విషయాన్ని వెంటనే సాధారణ పరిశీలకుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. హనుమకొండ జిల్లాలో మొత్తం 58 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించి, 70 మంది సూక్ష్మ పరిశీలకుల ను నియమించడమైనదని తెలిపారు. వీరు మూడు దశలలో జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలలో తమ తమ విధులను నిర్వర్తించి సరిగా రిపోర్టును అంద జేయాలని తెలిపారు ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎన్నికల అధికారి, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, జిల్లా పరిషత్ సీఈవో రవి, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మహేందర్, మాస్టర్ ట్రేట్కనర్స్ సుధాకర్ రెడ్డి, రవి, శ్రీనివాస్ స్వామి, భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.



# సాయి ఈశ్వర చారి మరణానికి బాధ్యత వహిస్తూ సీఎం రాజీనామా చేయాలి...

- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసి స్థానిక సంస్థ ఎన్నికల్లో వెళ్తామని చెప్పిన కాంగ్రెస్ మాటలను నమ్మి అధికారం ఇస్తే మమ్మల్ని మోసం చేసిందని ఆత్మబలిదానం చేసుకున్న సాయి ఈశ్వర చారి
- సాయి ఈశ్వర చారి మృతి బాధ్యత వహిస్తూ సీఎం రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలి.
- బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు రాజీనామా చేసి బీసీ హక్కుల కోసం పోరాటం చేయాలి.
- పార్లమెంట్ శీతాకాల సమావేశంలో బీసీ బిల్లును ప్రవేశపెట్టాలి.
- కేంద్ర ప్రభుత్వం వెంటనే రాజ్యాంగ సవరణ ద్వారా 9వ షెడ్యూల్లో బీసీల హక్కులను చేర్చి బీసీలకు న్యాయం చేయాలి.
- సర్పంచ్ ఎన్నికలను బీసీలకు 42% వాటాను ప్రకటించిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలి అప్పటివరకు వాయిదా వేయాలి.
- సాయి ఈశ్వర చారి కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలి.

**హన్మకొండ, డిసెంబర్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్) :** గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా బీసీలకు 42% వాటాన్ని కల్పిస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లోకి వెళ్తామని ప్రకటించడం జరిగింది అనంతరం ఎన్నో సందర్భాల్లో కాంగ్రెస్ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి 42 శాతం వాటాన్ని ప్రకటించి ఎన్నికలు వెళ్తామని అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి మాట ఇవ్వడం జరిగింది. బిల్లును ఉభయ సభలో ప్రవేశపెట్టి ఆమోదించి గవర్నర్ వద్దకు కూడా పంపియడం జరిగింది గవర్నర్ పెండింగ్లో బిల్లును పెండింగ్లో పెట్టడం వల్ల కాంగ్రెస్ ప్రభుత్వం గత పంచాయతీరాజ్ చట్టాన్ని సదరించి ఆర్డినెన్సు ద్వారా బీసీలకు 42 శాతం వాటాన్ని కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఆర్డినెన్స్ అమలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు నోటిఫికేషన్ ని విడుదల చేస్తే కోర్టు ఆర్డినేషన్ కొట్టివేసి మామూలు ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరింది గతంలో 23% వాటా ఉన్న బీసీలకు ఇప్పుడు కేవలం 17% మాత్రమే అవకాశాలు కనిపిస్తూ ఎన్నికల నోటిఫికేషన్ రావడానికి బీసీ సమాజం తీవ్రంగా ఖండించింది ఈ పరిణామాలను పసి గట్టినటువంటి బీసీ లోని యువకులు బాధతో ఇక ఏ ప్రభుత్వం వచ్చినా అగ్రవర్ణ పార్టీలు మనకు న్యాయం చేయాలని మానసిక ఆందోళన చెంది సాయి ఈశ్వర చారి అనే యువకుడు పెట్రోల్ పోసుకొని ఆత్మ బలిదానానికి సిద్ధమయ్యాడు అనుకోకుండా గాంధీ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ శుక్రవారం మరణించడం జరిగింది. వారు చనిపోతూ బీసీలకు అన్యాయం చేస్తున్నారని బిజెపి కాంగ్రెస్ టీఆర్ఎస్ అన్ని పార్టీలు కూడా రాజ్యాంగ బద్ధంగా బీసీలకు రావాల్సిన రిజర్వేషన్లు రాకుండా అడ్డుకుంటున్నాయని దీని వెనకాల అగ్ర వర్ణాల కుట్ర ఉందని అన్ని పార్టీల్లో అగ్రవర్ణ నాయకత్వం ఉండడం వల్ల బీసీలకు న్యాయం జరగటం లేదని అందుకనే బీసీలు తమ కోసం బీసీ పార్టీని ఏర్పాటు చేసుకొని తమ ఓటును బీసీలకే వేసుకోవాలని చెప్పి తుది శ్వాస విడిచాడు ఆనాడు తెలంగాణ ఉద్యమానికి తొలి కాగడగా శ్రీకాంతా చారి అయితే ఈరోజు బీసీ ఉద్యమానికి తొలి కాగడగా సాయి ఈశ్వర చారి ఆత్మార్పణ చేసుకోవడం చాలా బాధాకరమైనది. బీసీలకు రాజ్యాంగ హక్కు కల్పించే విధంగా తొమ్మిదో షెడ్యూల్లో చేర్చి తమిళనాడు మాదిరిగా తెలంగాణకి అవకాశం ఇవ్వాలని, స్థానిక సంస్థల్లో, విద్యా , ఉద్యోగాల్లో రిజర్వేషన్లను పెంచుకునే అవకాశం కల్పించాలని, జనాభా దామాషా ప్రకారం రాజ్యాంగ బద్ధమైన రిజర్వేషన్లు అమలు చేసుకునే హక్కును రాష్ట్రాలకు కల్పించాలని, బిజెపి కేంద్ర ప్రభుత్వం వెంటనే శీతాకాల సమావేశంలో పార్లమెంట్లో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింప చేయాలని బీసీ ప్రజలు కోరుకుంటున్నారు.సాయి ఈశ్వర చారి మృతికి ముమ్మాటికి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలే కారణమని బీసీలకు రిజర్వేషన్లను పెంచుతామని చెప్పి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే దీనికి బాధ్యత వహించి సీఎం రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేయడం జరిగింది బీసీ మంత్రులు ఎంపీలు ఎమ్మెల్యేలు అన్ని పార్టీల నాయకులు తమ పార్టీలకు రాజీనామా చేసి ఉద్యమాల్లోకి రావాలని బీసీల హక్కులను సాధించిన తర్వాతనే స్థానిక ఎన్నికలను నిర్వహించాలని డిమాండ్ చేశారు. సాయి ఈశ్వర చారి కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ మహాసేన కన్వీనర్ తాడిశెట్టి క్రాంతి కుమార్, కో..కాన్వీనర్ గొల్లపల్లి వీరస్వామి, బిసి రాష్ట్ర నాయకులు చాపర్తి కుమార్ గాడ్గే, బీసీ ఇంటలెక్చువల్ ఫోరం కో..ఆర్డినేటర్ ప్రొఫెసర్ డాక్టర్ వీరస్వామి,



ఎస్సీ ఎస్టీ బీసీ జాక్ హనంకొండ చంద మల్లయ్య, కేయూ విద్యార్థి నాయకులు డాక్టర్ దామోదర్, ఉద్యోగ సంఘాల నాయకులు బుసికొండ ఓంకార్, బీసీ విద్యార్థి నాయకులు రాజేష్ సాయి రాకేష్ వివిధ రాజకీయ పార్టీ , బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఆర్‌బిఐ మరోమారు కీలక నిర్ణయం

### రెపోరేటును మరో 25 బేసిన్ పాట్లు తగ్గింపు

### తాజా నిర్ణయంతో తగ్గనున్న రుణాల వడ్డీలు

**ముంబై,డిసెంబర్5:** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరోసారి శుభవార్త ప్రకటించింది. కీలక వడ్డీ రేట్లను మరో 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గిస్తున్నట్టు పేర్కొంది. దీంతో రెపో రేటు 5.25 శాతానికి దిగొచ్చింది. ఈ మేరకు ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా శుక్రవారం వెల్లడించారు. అయితే.. ఈ ఏడాదిలో ఇప్పటికే వడ్డీ రేట్లపై ఆర్బీఐ ట్రిపుల్ బొనాంజా ప్రకటించింది. ఫిబ్రవరి, ఏప్రిల్ నెలల్లో కీలక వడ్డీరేట్లపై 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గించింది. ఆ తర్వాత జూన్ నెలలో మరోసారి ఏకంగా 50 పాయింట్ల మేర కోత విధించింది. దీంతో 2025 ఏడాదిలోనే మొత్తం రెపో రేటు 1.25 మేర తగ్గింది. మొత్తంగా ఏడాది ముగింపు దశలో ఈ ఏడాది ఇప్పటికే వడ్డీ రేట్లపై ట్రిపుల్ బొనాంజా ప్రకటించిన ఆర్‌బీఐ.. మరోసారి గుడ్‌న్యూస్ చెప్పింది. దీంతో రెపో రేటు 5.25 శాతానికి దిగొచ్చింది. రూపాయి పతనం కొనసాగుతున్నప్పటికీ ద్రవ్యోల్బణం కనిష్ఠ స్థాయికి పడిపోవడం, వృద్ధిరేటు పెరగడంతో రేట్ల కోత చేపట్టినట్లు మల్హోత్రా వెల్లడించారు. వడ్డీ రేట్లను తగ్గించడంతో గృహ, వాహన రుణ గ్రహీతలకు మరికొంత ఉపశమనం లభించినట్లయ్యింది. జీఎస్‌టీ హేతుబద్ధీకరణతో కొనుగోళ్ల



పెరగడంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో 8.2శాతం వృద్ధి నమోదైంది. దీంతో 2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ వృద్ధి రేటు అంచనాలను 6.8 శాతం నుంచి 7.3 శాతానికి పెంచుతున్నాం. ద్రవ్యోల్బణం కూడా తగ్గుముఖం పట్టింది. అందువల్ల ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యోల్బణం అంచనాలను 2.6శాతం నుంచి 2 శాతానికి తగ్గిస్తున్నాం అని ఆర్‌బిఐ గవర్నర్ వివరించారు. రూ.1 లక్ష కోట్ల విలువైన ప్రభుత్వ సెక్యూరిటీస్‌ల విక్రయాల కోసం ఓపెన్ మార్కెట్ ఆపరేషన్స్‌ను నిర్వహించాలని నిర్ణయించాం. విదేశీ మారక నిల్వలు 686 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. రాబోయే 11 నెలల వరకు దిగుమతులకు ఇవి ఉపయోగపడతాయి. తాజాగా రెపో రేటును 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గడంతో 5.50 శాతంగా ఉన్న రెపో రేటు 5.25 శాతానికి దిగొచ్చింది. దీంతో వడ్డీ రేట్ల తగ్గింపుతో దేశ వ్యాప్తంగా బ్యాంకులు తమ లోన్ వడ్డీ రేట్లను త్వరలోనే సవరించనున్నాయి. ఫలితంగా.. హోమ్ లోన్, కారు లోన్, పర్సనల్ లోన్‌లపై వడ్డీ రేట్లు తగ్గే అవకాశముంది. ఇది సామాన్యుడికి గొప్ప ఊరట కలిగించే నిర్ణయమని ఆర్థిక నిపుణులు పేర్కొంటున్నారు.

ఆర్బీఐ తాజా నిర్ణయంతో హోమ్ లోన్ ఖాతాదారుల చెల్లింపు విధానం ఎలా ఉంటుందో ఓసారి పరిశీలిస్తే.. 8.5 శాతం వడ్డీ రేటుతో 15 ఏళ్లు, 20 ఏళ్లు, 25 ఏళ్ల చొప్పున కట్టేందుకు తీసుకున్న లోన్.. 25 బేసిస్ పాయింట్ల రెపో రేటు తగ్గింపుతో 8.25 శాతం వడ్డీతో కట్టాల్సి ఉంటుంది.రూ.25 లక్షలు హోమ్ లోన్ 15 ఏళ్ల కాల పరిమితితో తీసుకున్నట్టయితే గతంలో 8.5 శాతం వడ్డీతో రూ.24,254 ఈఎంఐ కట్టాల్సి ఉండేది. కానీ, ప్రస్తుతం.. 8.25 శాతం వడ్డీతో రూ.24,254 ఈఎంఐ చెల్లిస్తే చాలు. ఇలా మొత్తం కాల పరిమితిలో రూ.65,696 ఆదా చేసుకునేందుకు వెసులుబాటు ఏర్పడింది.ఇదే రూ.25 లక్షల మొత్తాన్ని 20 ఏళ్ల కాల పరిమితికి తీసుకున్నట్టయితే.. గతంలో రూ.21,696 ఈఎంఐ కట్టాల్సి ఉండగా.. తాజాగా రూ.21,302 పే చేస్తే సరిపోతుంది. ఇలా మొత్తమ్మీద రూ.94,545 సొమ్ము ఆదా అవనుంది. ఇంతే రూ.25 లక్షల మొత్తాన్ని 25 ఏళ్ల కాల పరిమితికి తీసుకున్నట్టయితే రూ.20,131 చొప్పున కాకుండా రూ.19,711 కట్టాల్సి ఉంటుంది. ఫలితంగా రూ.1,25,827 ఆదా అవుతుంది.ఇక 30 ఏళ్లకు రూ.19,223 ఈఎంఐ కట్టే రుణ గ్రహీతలు రూ.18,782 చొప్పున చెల్లించడం వల్ల రూ.1,58,822 మొత్తం తగ్గించబడుతుంది. రూ.50 లక్షల రుణానికి ప్రస్తుతం రూ.43,391 ఈఎంఐతో కట్టాల్సిన వారు.. తాజా తగ్గింపుతో రూ.42,603(8.25 శాతం వడ్డీ రేటు ప్రకారం) చొప్పున చెల్లిస్తూ 20 ఏళ్లకు రూ.1,89,091 ఆదా చేస్తారు. రూ.75 లక్షల రుణం తీసుకున్న వారు ప్రస్తుతం రూ.60,392 ఈఎంఐ ద్వారా చెల్లించేవారు తగ్గింపు తర్వాత రూ.59,134 పే చేయాల్సి ఉంటుంది. ఇలా వీరికి 25 ఏళ్లలో రూ.3,77,481 నగదు ఆదా అవుతుంది. రూ.1 కోటి రుణ గ్రహీతలు.. రూ.76,891 చొప్పున ప్రస్తుతం ఈఎంఐ ద్వారా చెల్లిస్తుండగా.. సవరించబోయే వడ్డీ రేట్ల ప్రకారం రూ.75,127 కట్టాల్సి ఉంటుంది. ఇలా వీరు 30 ఏళ్లలో రూ.6,35,287 సొమ్మును ఆదా చేసుకున్నట్లవుతుంది. రెపో రేటు తగ్గింపుతో ఫ్లోటింగ్ రేట్ లోన్ రుణాలు తీసుకున్న వారు వెంటనే ఈ ప్రయోజనాన్ని పొందుతారు. అనగా 2019 అక్టోబర్ 01 తర్వాత బ్యాంకు నుంచి లోన్ పొందిన కస్టమర్లు. ఈ గృహ రుణాల్లో చాలా వరకూ రెపో రేటుకు అనుసంధానమై ఉంటాయి. కాబట్టి ఆర్బీఐ రెపో రేటును తగ్గించినప్పుడు.. ఆయా బ్యాంకులు వెంటనే వడ్డీ రేట్లను సవరిస్తాయి. దీంతో హోమ్ లోన్ల తగ్గింపులు వెంటనే అమల్లోకి వస్తాయి.

## స్వల్పంగా పెరిగిన బంగారం ధరలు



**న్యూఢిల్లీ,డిసెంబర్5:** మగువలకు బంగారం ధరలు మళ్లీ షాకిచ్చాయి. నిన్న స్వల్పంగా తగ్గిన ధరలు.. శుక్రవారంమళ్లీ పెరిగిపోయాయి. రోజుకోలాగా బంగారం ధరలు హెచ్చు తగ్గులు అవుతున్నాయి. శుక్రవారం తులం గోల్డ్‌పై రూ.270 పెరగగా.. సిల్వర్ ధర మాత్రం దిగొచ్చింది. ఏకంగా రూ.4,000 తగ్గింది.బులియన్ మార్కెట్‌లో ఈరోజు 24 క్యారెట్ల 10 గ్రాముల ధరపై రూ.270 పెరిగి రూ.1,29, 930 దగ్గర ట్రేడ్ అవుతుండగా.. ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల ధరపై రూ.250 పెరిగి రూ.1,19,100 దగ్గర అమ్ముడవుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.210 పెరిగి రూ.97, 450 దగ్గర ట్రేడ్ అవుతోంది.వెండి ధర మాత్రం ఈరోజు భారీ ఉపశమనం కలిగింది. ఈరోజు బులియన్ మార్కెట్‌లో కిలో వెండిపై రూ.4,000 తగ్గి రూ.1,87, 000 దగ్గర ట్రేడ్ అవుతోంది. చెన్నై, హైదరాబాద్‌లో మాత్రం రూ.1,96,000 దగ్గర అమ్ముడవుతోంది. ఇక ఢిల్లీ, ముంబై, కోల్‌కతాలో మాత్రం కిలో వెండి రూ.1,87,000 దగ్గర ట్రేడ్ అవుతోంది.

## శ్రీలంకను కుదిపేసిన దిత్వా తుఫాన్

### ఇప్పటి వరకూ 486 మంది మృత్యువాత

### సుమారు 341 మంది ఆచూకీ గల్లంతు

**కొలంబో,డిసెంబర్5:** దిత్వా తుఫాన్ ద్వీప దేశం శ్రీలంకను భారీగా కుదిపేసింది. తుఫాను బీభత్సానికి కుండపోత వర్షాలు కురిశాయి. దీంతో ఎక్కడికక్కడ వరదలు సంభవించాయి. ఇళ్లు కూలిపోయాయి. కొండచరియలు విరిగిపడ్డాయి. అనేక పట్టణాలు పూర్తిగా నీట మునిగాయి. వేలాది మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. శ్రీలంక విపత్తు నిర్వహణ కేంద్రం వెల్లడించిన వివరాల ప్రకారం.. 20 రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నాయి. రోడ్లు, వంతెనలు కొట్టుకుపోవడంతో జనజీవనం స్తంభించింది. దిత్వా తుఫాను బీభత్సానికి భారీగా ఆస్తి ప్రాణ నష్టం సంభవించింది. నవంబర్ 16 నుంచి ఇప్పటి వరకూ 486 మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 341 మంది ఆచూకీ గల్లంతయింది. ఈ సంక్షోభ సమయంలో భారత దేశం శ్రీలంకకు అండగా నిలుస్తోంది. 'ఆపరేషన్ సాగర్ బంధు' పేరుతో మానవతా సాయాన్ని అందజేస్తోంది. జాతీయ విపత్తు స్పందన దళం , భారత వాయు సేన ప్రజల ప్రాణాలను కాపాడుతున్నాయి.



## బాలయ్య అభిమానులకు నిరాశ

### అఖండ-2 వాయిదా వేసిన నిర్మాణ సంస్థ

**హైదరాబాద్,డిసెంబర్5:** బాలకృష్ణ - బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో రూపొందిన తాజా చిత్రం 'అఖండ 2' వాయిదా పడింది. ఈ సినిమా విడుదలపై కొన్ని గంటలుగా సందిగ్ధత నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ చిత్రం సమస్యల్లో చిక్కుకున్నట్లు వార్తలొచ్చాయి. గురువారం రాత్రి ప్లాన్ చేసిన ప్రీమియర్స్‌ను చిత్ర బృందం రద్దు చేయడంతో.. ఆ వార్తలకు బలం చేకూరింది. తాజాగా చిత్ర విడుదలను వాయిదా వేస్తున్నట్లు నిర్మాణ సంస్థ 14 రీల్స్ ప్లస్ ప్రకటించింది. షెడ్యూల్ ప్రకారం ఈనెల 5న థియేటర్లలో ఈ చిత్రం విడుదల కావాల్సిఉంది. ఈ మేరకు 14 రీల్స్ ప్లస్ సంస్థ ఎక్స్ వేదికగా పోస్టు చేసింది. 'అనివార్య కారణాల వల్ల 'అఖండ 2' షెడ్యూల్ ప్రకారం విడుదల కావడం లేదు. ఈ విషయం పట్ల చింతిస్తున్నాం. ఈ క్షణం మాకు చాలా బాధాకరమైనది. ప్రతి అభిమాని, సినీ ప్రేమికుడికి ఇది కలిగించే నిరాశను మేము అర్థం చేసుకుంటాము. ఈ విషయాన్ని వీలైనంత త్వరగా పరిష్కరించడానికి అవిశ్రాంతంగా కృషి చేస్తున్నాము. ఈ నిర్ణయం పట్ల కలిగిన అసౌకర్యానికి మా హృదయపూర్వక క్షమాపణలు. ఈ సమయంలో మీ మద్దతు మాకు చాలా అవసరం. అతి త్వరలో సానుకూల నిర్ణయంతో మీ ముందుకు వస్తాం అని నిర్మాణ సంస్థ పేర్కొంది.